Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 171 Issue No : 171 | శుక్రవారం Friday | మే 29, 2026 29 MAY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# సుగాలి ప్రీతి ప్రాణం పోయిందా.. తీశారా..?

(రామమోహన్ రెడ్డి)

సుగాలి ప్రీతి పదవతరగతి చదువుతున్న ఒక పసిప్రాణం.తల్లి సుగాలి పార్వతి అంగవైకల్యం లెక్కచేయకుండా తన కూతురిని ఉన్నత చదువులు చదివించుకోవలనే ఆశ తో ఉన్నత విద్యాప్రమాణాలతో ఈ సమాజానికి ఆదర్శ పురుషుడిగా పేరు గాంచిన కట్టమంచి రామలింగారెడ్డి పేరుతో విద్యను అందిస్తున్న కర్నూలు శివారు ప్రాంతం లో ఉండే కట్టమంచి రామలింగారెడ్డి విద్యాసంస్థలో చేర్పించితే సరస్వతి కటాక్షం లభిస్తే గొప్ప ప్రయోజకురాలు అవుతుందన్న ఆశతో ఉన్న ఆ తల్లికి తన కుమార్తె హాస్టల్ గదిలో ఉన్న ఫ్యాన్ కు నిర్జీవంగా వ్రేలాడుతూ కనిపించింది.ఆ హృదయ విధారకరమైన ఘటన చూసిన ఆ తల్లి హృదయం అల్లాడి పోయింది. అది ఆత్మ హత్య కాదు తన కుమార్తెను అత్యాచారం చేసి హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించారని తల్లడిల్లి న్యాయం కోసం గుండెలు బద్దలయ్యేలా నలు దిక్కులు పిక్కటిల్లేలా అరచింది.అయినా న్యాయం అన్నది అంగడిలో సరుకు అన్న విషయం ఆలస్యం గా తెలుసుకుంది.అయినా ఆమె పోరాటం ఆపలేదు.











» ఏడు సంవత్సరాలు దాటినా.. » ఎక్కడ న్యాయం జరగక పోయే..

» ప్రభుత్వాలు మారినా ఫలితం లేకపోయే.. » రాజకీయ పార్టీలకు ఓ వరంలా మార్చుకుంటున్నారే తప్ప.. » అసలు సిషలు దోషులు మాత్రం దొరకక పోయే.. » రాష్ట్ర పోలీస్ చేతగానిది అయ్యిందా.. » అలా చేతగాని వ్యవస్థలా ముద్ర వేశారా..వేస్తున్నారా.. » సీబీఐలో ఉండేది కూడా ఐపీఎస్ లేగా.. » దేశంలో ఎన్ని కేసులు సీబీఐ పరిష్కరించింది.. » సిబిఐ అన్న పేరుతో కాలాన్ని వెళ్లబుచ్చడమేనా.. » దేశ ద్రోహులను పట్టుకుంటున్నారు.. » దేశ దిమ్మరులను పట్టులోలేరా.. » లిక్కర్ స్కామ్, ఐటి స్కామ్ లంటూ జైళ్ల పాలు చేస్తున్నారు.. » పాసిపాప ప్రాణం ఎలా పోయిందో పరిగట్టలేరా.. » నాలుగు గోడల మధ్య జరిగినదే తెలియపరచలేరా.. » అంతర్జాతీయ స్మగ్లర్లను అరెస్ట్ చేస్తుంటే.. » ఒక విద్యాలయం లో జరిగిన నేరం గుర్తించలేరా.. » పవనన్న పరామర్శ పనికిరానిది అయ్యిందా.. » ప్రభుత్వం లో ఆయనే కీలకం అయితే.. » ఈ కేసు పరిస్కారం ఇంకా కాలేదంటే.. » న్యాయం అంగడిలో సరుకయిందా లేక.. » అంగడిలో సరుకే న్యాయం అయిందా.. » ఓ న్యాయమా ఏమిటే ఈ అన్యాయం..

ఇదంతా సరిగ్గా 2017 ఆగస్టు 19వతేదీన జరిగింది.అయితే మృతురాలి తల్లి పోరాటంతో పాఠశాల యాజమాని అతని కుమారులను అరెస్ట్ చేశారు కొన్ని రోజుల తరవాత బెయిల్ పై విడుదల చేసారు. కానీ మృతురాలి తల్లి నిజ నిర్ధారణ కోసం సీబీఐ విచారణ కోరినప్పటి టిడిపి ప్రభుత్వం కేసు విచారణ దశలో ఉండడం ఆ తరువాత 2019 వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో కేసు స్థితిగతులు మారిపోయింది.2019లో ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ అప్పటి వైసీపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

- మిగతా 2లో..

## సుప్రీంకోర్టుకు నలుగురు హైకోర్టు సిజెలు, మహిళా న్యాయవాది



### కొలీజియం సిఫారసు

న్యూఢిల్లీ : నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో పాటు ఒక సీనియర్ మహిళా న్యాయవాదిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యాకాంత్ నేతృత్వంలోని కొలీజియం అత్యున్నత న్యాయస్థానానికి సిఫారసు చేసింది.

2 లో



## అమెరికా నౌకలపై ఇరాన్ దాడి

టెహ్రాన్ : యుద్ధాన్ని ముగించడానికి అమెరికా - ఇరాన్‌ల మధ్య ఒప్పందం కుదుర్చోవడానికి చర్చలు పురోగతిలో సాగుతున్నాయని మీడియాలో వార్తొలస్తున్నాయి. ఇదిలా ఉండగా.. అమెరికా ఒప్పందానికి రెడీ అని చెబుతూనే మరోవైపు ఇరాన్‌పై దాడులకు పాల్పడుతూ దాని ద్వంద్వ స్వభావాన్ని బయటకు వెల్లడిస్తోంది.

2 లో



అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్

## వినలేదు

### మంత్రి అచ్చెన్నాయుడు

- జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్న అచ్చెన్న
- చేసిన అభివృద్ధిని చెప్పుకోకపోవడం వల్లే 2019లో టీడీపీకి నష్టం జరిగిందని వ్యాఖ్య
- వైసీపీ మరోసారి అధికారంలోకి రాకుండా పాతిపెడదామన్న అచ్చెన్న

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 24 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పేదలకు రూ. 5కే కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా..

- మిగతా 2లో..

## ఎన్టీఆర్‌కు భారతరత్న తెలుగువారి ఆకాంక్ష

### తెలుగుజాతి గుండెల్లో శాశ్వతంగా ఎన్టీఆర్

» లోకేష్ ప్రతిపాదించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు మనమే ప్రారంభిద్దాం

» మహానాడు సభలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు

» ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడులో ఏకగ్రీవంగా తీర్మానం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : తెలుగుజాతికి వెలుగై నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశరాజకీ యాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని ఆయన కోరారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని గురువారం మహానాడు రెండో రోజున ఎన్టీఆర్ కు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

2 పేజీలో..



## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

» ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పవన్ కల్యాణ్ నివాళి » ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని కొనియాడిన పవన్ » రూ.2కే కిలో బియ్యం పథకంతో పేదల ఆకలి తీర్చారని ప్రశంస » ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నడుపుతోందని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు. ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

## ఆధునికత, ఆధ్యాత్మికత కలయికే లక్ష్యం

» మహానాడులో మంత్రి ఆనం » మహానాడులో 'ఆనంద ఆంధ్రప్రదేశ్'పై ప్రత్యేక తీర్మానం » ఆధునికత, ఆధ్యాత్మికత కలయికే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి ఆనం » అభివృద్ధి అంటే ధర్మంతో కూడిన సమృద్ధి అని వ్యాఖ్య » సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు » ఏఐ, డిజిటల్ గవర్నెన్స్‌తో భవిష్యత్ నిర్మాణం అని స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తెలుగుదేశం పార్టీ మహానాడు-2026 రెండో రోజు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా 'ఆధునిక, ఆధ్యాత్మిక, ఆనంద ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ప్రవేశపెట్టిన తీర్మానంపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగించారు. రాష్ట్రం ఆధునికత వైపు పరుగులు తీస్తూనే, ప్రతి కుటుంబం ఆధ్యాత్మికతలోని ఆనందాన్ని అనుభవించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని ఆయన అన్నారు.

2 పేజీలో..



## వేధింపులతో వామపక్షాల గొంతు నొక్కలేరు

### శ్రీలంక కమ్యూనిస్ట్ పార్టీ

కొలంబో: సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రాజకీయ ప్రేరేపితంగా జరిపిన దాడిని శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. మితవాద శక్తుల రాజకీయ కక్ష సాధింపును ఎదుర్కొంటున్న పినరయి

2 పేజీలో..



# సుగాలి ప్రీతి ప్రాణం పోయిందా..తీశారా..?

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత 8 నెలలు గడిచినా సీబీఐ దర్యాప్తు ప్రారంభించకపోవడంతో సుగాలి ప్రీతి తల్లిదండ్రులు 2020లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై సమాధానం చెప్పాలని కోర్టు సీబీఐని ఆదేశించింది. 'సుగాలి ప్రీతి కేసును దర్యాప్తు చేయడానికి తమ దగ్గర తగినన్ని వనరులు లేవు' అంటూ ఈ కోర్టుకు తెలిపింది సీబీఐ.

సుప్రీంకోర్టు దిశానిర్దేశం చేసిన సున్నితమైన కేసుల్లో తాము ఇప్పటికే తలమునకలై ఉన్నామనీ, సుగాలి ప్రీతి కేసును దర్యాప్తు చేయడానికి తగినన్ని వనరులు తమ దగ్గర లేకుండా పోయాయని, ఈ కేసు దర్యాప్తు చేయడం తమకు సాధ్యం కాదని కోర్టుకు సీబీఐ తెలిపింది.

**అయితే నాటి :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనసేనాని పవన్ కళ్యాణ్ కేసును ప్రధానంగా చేసుకుని 2020లో కర్నూలులో ర్యాలీ చేశారు. "మా ప్రభుత్వం వస్తే మొదటి కేసు ఇదే" అని హామీ ఇచ్చారు. 2024 ఎన్నికల సమయంలో కూడా గుర్తు చేశారు. 2020 ఫిబ్రవరిలో అప్పటి సీఎం వైఎస్ జగన్ ప్రీతి కుటుంబాన్ని కలిసి ఓదార్చారు. సీబీఐకి అప్పగించేందుకు జీవో 37 జారీ చేశారు. అదే విదంగా సుగాలి ప్రీతి కుటుంబానికి నష్టపరిహారంగా ఐదు ఎకరాలవ్యవసాయ పొలము,ఐదు సెంట్ల ఇంటి స్థలము మృతురాలి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వడం జరిగింది. కానీ సీబీఐ "జీవో చెల్లదు, లెటర్ రాలేదు" అని అంటూనే 2025 ఫిబ్రవరిలో "వనరులు లేవు, కేసు తీసుకోలేకపోతున్నాము" అని సీబీఐ హైకోర్టు కు తెలిపింది.దీంతో సుగాలి ప్రీతి కేసు ఎనిమిది సంవత్సరాల తరువాత మళ్ళీ రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇక్కడ ప్రధానంగా ఆలోచన చేయాల్సిన విషయం ఏమిటంటే కేవలము కొంతమంది హత్యలు,కొన్ని ముఖ్యమైన కేసులు మాత్రమే అపరిష్కృతంగా మిగిలిపోతూ ఉన్నాయి.

"అస్త్రఅశీతీఋఅఎవ శీట శ్రీఋఉ అం అశీ వఞఎబంవ"చట్టం తెలియకపోవడం ఒక సాకు కాదన్న తీరున ఈ సమాజం లో జరుగుతున్న అత్యంత దారుణమైన సంఘటనలకు సంబంధించి నమోదు కాబడిన కాబడుతున్న కేసుల్లో దర్యాప్తులో పురోగతి కేవలం మీడియా ప్రసారాల కు వ్యక్తిగత దూషణలు రాజకీయ పరమైన ప్రయోజనాల కోసమే అన్న రీతిన మారిపోతుండడం నిజంగా





అత్యంత దయనీయమనే చెప్పాలి.

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజకీయ, అధికార వ్యవస్థ లతో విసిగి వేసరిపోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయులు పాలనను గుర్తుకు తెచ్చుకుంటారని ఆనాడే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పిన విదంగా నేటి మన పాలకులు తీరు ఉందని నిస్సంకోచంగా చెప్పచ్చుమ్.అది ఏ ప్రభుత్వం అయిన సరే.కారణం ఈ దేశం మొత్తం అట్టడగుకి పోయిన నిర్భయ కేసు కావచ్చు..సినీ నటీ ప్రత్యూష కేసు లో న్యాయం ఆలస్యంగా జరిగితే మిగిలిన వేలాది కేసులు ఇప్పటికి పెండింగులో ఉన్నాయి. రాజకీయ పరమైన కేసుల్లో గాలి జనార్దన్ రెడ్డి మైనింగ్ కేసు, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు, చంద్రబాబు ప్రతిపక్ష నేత గా ఉన్నప్పుడు ఆయన మీద బనాయించిన కేసులు ప్రస్తుతం లిక్కర్ కేసు,ఈడీ విచారణ ఇలా ఇవన్నీ కూడా ఆఘమేఘాల మీద నమోదు కావడం అరెస్ట్ చేయడం బెయిల్ పై రావడం ఇలా కళ్లు మూసి తెరిచే లోవు జరిగి పోతున్నాయి. కానీ మాజీమంత్రి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ తమ్ముడు వివేకానంద రెడ్డి హత్య కేసు సుగాలి ప్రీతి ,అయేషా మీరా ఇలా కొన్ని కేసులు కంటి తుడుపు చర్యగా సంవత్సరాల గడుస్తున్నా కూడా న్యాయం అన్న దానికోసం వేచిచూడక తప్పడం లేదు.

మరి ఇదే రాష్ట్రం ఇదే ఐపీఎస్, ఇదే రాష్ట్ర, జిల్లా ,డివిజన్, సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసులు అంత నిక్కచ్చిగా అంతెందుకు సామజిక మద్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసాడని పోసాని కృష్ణ మురళి, ప్రస్తుత ప్రొఫెసర్ నాగేశ్వరరావు ల కోసం వందలాది మంది పోలీసులు నిద్రాహారాలు మానేసి బాధితులను ఎక్కని కోర్టు ,తొక్కని పోలీస్ స్టేషన్ లేకుండా చేసిన అంత సమర్ధత ఉన్న పోలీసులకు ఒక విద్యార్థి మరణం సహజం కాదని ఆ తల్లి అంగవైకల్యం కూడా లెక్క చేయక అన్ని ఆధారాలు ఉన్నాయని అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల చుట్టు తిరుగుతూ ఉందంటే చట్టం ధర్మం,న్యాయం అనేవి చెప్పుకోవడానికి వినడానికి, గోడల మీద రాసుకోవడానికా అన్న మీమాంసకు ప్రజలు రాక తప్పదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే నవ్యాంధ్ర ప్రదేశ్ లో ఎందరో ఐపీఎస్,ఐఏఎస్ లు జైలు పాలు అయ్యారు,సస్పెన్షన్ గురయ్యారు.కానీ అజ్ఞానం నుండి జ్ఞనం వైపు నడిపించే గురువుల సంరక్షణ లో ఉంటూ దేవాలయం లాంటి విద్యాలయం లో ఒక ముక్కుపచ్చలారని చిన్నారి అసువులు బాసితే అందులో అనేక రకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో విచారణ పేరుతో జరుగుతున్న కాలయాపన పై రాజకీయ పార్టీల నేతలను ఆశ్రయిస్తుంటే ఒక పార్టీ వారు ఇంకోక పార్టీ పై విమర్శలు ప్రతి విమర్శలతోనే కాలం సరిపోవడం తప్ప ఇంకొకటి లేదన్న వాదం వినిపిస్తోంది.

నాడు టిడిపి ఆ తరువాత వైసీపీ నేడు కూటమి ఇలా అధికార ప్రతిపక్ష పార్టీలకు ఇలాంటివి తమ ప్రచార ఆర్భాటాలకు బాగా సరిపోతున్నాయే తప్ప బాధిత కుటుంబాలకు భరోసా ఎక్కడ లభిస్తుందన్న భావన ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. మరి ఇలాంటి పరిస్థితుల్లో సుగాలి ప్రీతి కేసు ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందో వేచిచూడక తప్పదు.

## సంపాదకీయం

### తమిళ రాజకీయాల్లో

# విజయ్ ఎత్తులు !

తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసరమైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మంత్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్ లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మెల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయాలనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే పక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలువురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందంటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్దతుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనాలు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి. దీంతో బలం 144కు చేరింది. రెండు కూటముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్లటైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది. సొంతంగా 107 స్థానాలు దగ్గరున్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామాలకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చనేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్‌కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుండా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ సమీకరణాలతో విజయ్ రాష్ట్రంలో మరింత బలపడాలని చూస్తున్నారు. అదే జరిగితే ద్రవిడ పార్టీలకు మనుగడ కష్టమే.

## ఎన్టీఆర్‌కు భారతరత్న

# తెలుగువారి ఆకాంక్ష



తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని సీఎం అన్నారు. సామాన్య ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని... భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం...అపూర్వం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

**ఎన్టీఆర్ ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదు**

'తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి...సినీ జీవితంతో పాటు రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుంది. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దేనికీ తిరుగు ఉండదు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరు. ఆయన మొదట సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరి ఆ తర్వాత ఆయన సినిమాల్లోకి వచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన స్థాపించిన ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించింది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్‌ది చిరస్మరణీయ స్థానం**

"'ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం, యువతకు దిక్సూచి అయ్యింది. సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని శాశ్వత విధానంగా ఎన్టీఆర్ మార్చారు. తెలుగుదేశం జెండా ఆడబిడ్డలకు అండ, రైతన్నలకు భరోసా, యువతకు విశ్వాసం. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. భవిష్యత్‌లో పార్టీకి సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్ కార్యాచరణ చేపడుతున్నాం. జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు లోకేష్ మహానాడు తొలిరోజున ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దాం. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



## ఆధునికత, ఆధ్యాత్మికత కలయికే లక్ష్యం

అభివృద్ధి అంటే కేవలం సంపద సృష్టించడం కాదని, ధర్మంతో కూడిన సమృద్ధి, శక్తితో కూడిన శాంతిని సాధించడమని వివరించారు. ప్రస్తుత ప్రపంచం సాంకేతిక విప్లవంతో వేగంగా మారుతోందని, ఏఐ, డిజిటల్ గవర్నెన్స్, గ్లోబల్ మార్కెట్లు మన భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయని ఆనం పేర్కొన్నారు. కేవలం ఆర్థిక ప్రగతిపైనే దృష్టి పెడితే సమాజం యంత్రంలా మారుతుందని, అదే సమయంలో కేవలం ఆధ్యాత్మికతే లక్ష్యమైతే ప్రపంచ పోటీలో వెనుకబడిపోతామని హెచ్చరించారు. ఈ రెండిటినీ సమన్వయం చేస్తూ ఆనంద ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ఒక దార్శనిక యజ్ఞమని అభివర్ణించారు. వేదాలు చెప్పిన 'సత్యమేవ జయతే' సూత్రాన్ని అనుసరించి పరిపాలనలో పారదర్శకత, రాజకీయాల్లో నైతికత ఉండాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారని తెలిపారు. ఆయన సారథ్యంలో, యువ నాయకులు నారా లోకేశ్ సహకారంతో రాష్ట్ర భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మతసామరస్యం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అంశాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు

ఆనాడు జగన్ వినిపించుకోలేదని అచ్చెన్న విమర్శించారు. అన్న క్యాంటీన్లను తొలగించారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానులు అన్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోనూ ఎన్నికల్లో జగన్ కు ఎదురుదెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు.

2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఏపీలో ఎంతో అభివృద్ధి జరిగిందని... కానీ దాన్ని మనం చెప్పుకోలేదని అచ్చెన్న అన్నారు. అదే సమయంలో జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో టీడీపీకి నష్టం జరిగిందని చెప్పారు. ఈసారి ప్రజలకు అలాంటి ఛాన్స్ ఇవ్వొద్దని... మన ప్రభుత్వం చేసిన మంచి పనులను, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాకుండా పాతిపెడదామని చెప్పారు.



## అమెరికా నౌకలపై ఇరాన్ దాడి

బుధవారం దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని బందర్ అబ్బాస్ అంతర్జాతీయ విమానాశ్రయంపై అమెరికా సైన్యం వైమానిక దాడులు చేసింది. దీనికి ప్రతి దాడిగా.. ఇరాన్ గురువారం హోర్ముజ్ జలసంధిని దాటుతున్న నాలుగు అమెరికా నౌకలపై ఇరాన్ దళాలు కాల్పులు జరిపాయి. ఈ విషయాన్ని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) వెల్లడించింది. గురువారం ఉదయం తెల్లవారుజామున 4.50 గంటల సమయంలో అమెరికా నౌకలపై ఇరాన్ సైన్యం దాడికి పాల్పడినట్లు ప్రభుత్వ మీడియా ఐఆర్ఐబి కూడా నివేదించింది.

## సుప్రీంకోర్టుకు నలుగురు హైకోర్టు సిజెలు, మహిళా న్యాయవాది

మొదటి పేజీ తరువాయి

మే 22, 27 తేదీల్లో వరుసగా సమావేశమైన అనంతరం కొలీజియం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం రాత్రి ఈ ఉత్తర్వులను విడుదల చేసింది. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్న సీనియర్ అడ్వకేట్ వి. మోహన పేరును జడ్జి పదవికి ప్రతిపాదించింది. సాయుధ దళాల్లో మహిళా అధికారుల కెరీర్ ఎదుగుదలలో ఉన్న వివక్షపై సుదీర్ఘంగా పోరాడిన ప్రముఖ న్యాయవాదుల్లో ఆమె ఒకరు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో జస్టిస్ బి.వి. నాగరత్న ఒక్కరే మహిళా జడ్జిగా ఉన్నారు. ఆమె కొలీజియంలోనూ సభ్యురాలిగా ఉన్నారు. హైకోర్టుల నుండి సుప్రీంకోర్టుకు సిఫార్సు అయిన వారిలో పంజాబ్-హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూ కాశ్మీర్-లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. జస్టిస్ షీల్ నాగు మాతృసంస్థ మధ్యప్రదేశ్ హైకోర్టు కాగా, జస్టిస్ చంద్రశేఖర్ జార్ఖండ్ నుండి, జస్టిస్ సచ్‌దేవా ఢిల్లీ నుండి, జస్టిస్ అరుణ్ పల్లి పంజాబ్-హర్యానా హైకోర్టు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సుప్రీంకోర్టులో చివరిసారిగా ఆగస్టు 2021లో మహిళా న్యాయమూర్తి నియమితులయ్యారు. ప్రస్తుతం వి. మోహన నియామకానికి ఆమోదం లభిస్తే ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సుప్రీంకోర్టుకు ఎంపికైన మహిళా జడ్జిగా ఆమె నిలవనున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు మొత్తం జడ్జీల సంఖ్యను (సిజెఐతో కలిపి) 32 నుండి 38 కి పెంచిన సంగతి తెలిసిందే. జూన్ నెలలో జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ పంకజ్ మిథాల్ పదవీ విరమణ చేయనుండటంతో మరికొన్ని ఖాళీలు ఏర్పడనున్నాయి. మరోవైపు అత్యున్నత న్యాయస్థానంలో పెండింగ్ కేసుల సంఖ్య లక్షకు చేరువ అవుతున్న తరుణంలో ఈ నియామకాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## వేధింపులతో వామపక్షాల గొంతు నొక్కలేరు

విజయన్, సీపీఐ(ఎం) మరియు కేరళలోని కార్మిక, రైతాంగ ప్రజలకు శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సంఘీభావం తెలిపింది.

ఈ విషయమై పార్టీ అంతర్జాతీయ విభాగం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. పినరాయి విజయన్ కేరళలోని కార్మికులు, రైతులు, అణగారిన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ప్రజానాయకుడని ఆ ప్రకటన పేర్కొంది. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వాలు ప్రజా ప్రత్యామ్నాయం సాధ్యమేనని ప్రపంచానికి నిరూపించాయి. మితవాద శక్తులు ఈ ప్రజా ప్రత్యామ్నాయాన్ని అసహనంతో చూస్తున్నాయి. కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి చేస్తున్న ఈ వేట దానికి ప్రతిబింబమే.

కేంద్ర సంస్థలను ఉపయోగించి చేసే ఇటువంటి వేధింపుల ద్వారా వామపక్షాల గొంతు నొక్కలేరని శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ స్పష్టం చేసింది. సంక్షోభాలను అధిగమించడం ద్వారా కేరళలో ఎర్ర జెండా మరింత ఎత్తుకు ఎగురుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

- డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది
- పొంగులేటి సవాల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్

**హైదరాబాద్,** సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# మచిలీపట్నం పోర్టు భూముల్లో బుసక మాఫియా

**అభివృద్ధి కోసం భూములిస్తే... పర్యావరణాన్ని గుల్ల చేస్తారా? ముఖ్యమంత్రి, ప్రధానమంత్రికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీరామ పవన్‌ధీర్ శానం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు చారిత్రాత్మక మచిలీపట్నం నగరం ప్రపంచ స్థాయి పోర్ట్ సిటీగా ఎదగాలనే ఆకాంక్షతో నాటి ప్రభుత్వ పిలుపు మేరకు కృష్ణా జిల్లాకు చెందిన ఒక ప్రతిష్ఠాత్మక కుటుం బం 46 ఎకరాల విలువైన వ్యవసాయ భూమిని త్యాగం చేసింది. కానీ నేడు అక్కడ జరు గుతున్న అక్రమాలు, పర్యావరణ విధ్వంసం స్థాని కులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.ఆశ యానికి తూట్లు... అక్రమాలకు బాటలు2018 సంవత్సరంలో గోపువానిపాలెం పరిధిలోని సర్వే నెం. 137 మరియు 138లో గల మా కుటుం బానికి చెందిన 46 ఎకరాల సారవంతమైన వ్యవసా య భూమిని పోర్టు, పోర్టు ఆధారిత పరిశ్రమల అభివృద్ధి కోసం పూర్తి విశ్వాసంతో రిజిస్టర్ చేశాం. కానీ నేడు అక్కడ జరుగుతున్న పరిస్థితులు చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది.– శ్రీరామ పవన్‌ధీర్ శానం, అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ.ప్రభుత్వ అవసరాల కోసం సేకరించిన ఈ భూముల్లోని బుసకను కొందరు అక్రమార్కులు ఇష్టానుసారంగా త్రవ్వేస్తూ, విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ త్రవ్వకాల వల్ల పరిసర గ్రామాల్లో పర్యావరణ సమతు ల్యత దెబ్బతినడమే కాకుండా, గ్రామీణ యువత సులభంగా డబ్బు సంపాదించే వ్యసనానికి లోనై అక్రమ మార్గాల్లోకి మళ్లుతున్నారని పవన్‌ధీర్ ఆందోళన వ్యక్తం చేశారు.సీఎం, పీఎంలకు ఫిర్యాదు – రంగంలోకి ఎస్పీఈ వ్యవహారంలో జరుగుతున్న దోపిడీపై కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీరామ పవన్‌ధీర్ శానం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కృష్ణా జిల్లా ఎస్పీ (SP) ప్రాథమిక విచారణ జరిపి, ఈ అంశాన్ని తదుపరి సమగ్ర విచారణ నిమిత్తం మైనింగ్, రెవెన్యూ మరియు ముడా (MUDA) శాఖలకు పంపించడం విశేషం. పోలీసు శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని పవన్‌ధీర్ శానం స్వాగతించారు.న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదుఅభివృద్ధి పేరిట భూములు లాక్కొని, వాటిని మాఫియా చేతుల్లో పెట్టడాన్ని సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ఈ అక్రమాలపై చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో బాధితులకు, స్థానిక ప్రజలకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని శ్రీరామ పవన్‌ధీర్ శానం హెచ్చరిం చారు. పాలకులారా.. ఇప్పటికైనా మేల్కొని ఈ బుసక దోపిడీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శుక్రవారం, మే 29, 2026

3



## ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ల పంపిణీ

**ఎండల తీవ్రత నేపథ్యంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వినూత్న చర్య**

**కిట్లలో బ్యాగ్, క్యాప్, కూలింగ్ గ్లాస్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు**

మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ఎండల తీవ్రత, వడగాల్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సమ్మర్ కిట్లను అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు జిల్లావ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న 120 మంది సిబ్బందికి ఈ సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు.ప్రతి కిట్‌లో ఎండల నుండి రక్షణ పొందేందుకు వీలుగా బ్యాగ్, క్యాప్, కూలింగ్ గ్లాస్, వాటర్ బాటిల్, ORS ప్యాకెట్లు, ఫేస్ షీల్డ్, N-95 మాస్క్ వంటి సామగ్రిని సిబ్బందికి అందించారు.ఆరోగ్య సంరక్షణ ముఖ్యం ఎస్పీ విద్యాసాగర్ నాయుడుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల



నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బంది తమ ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎండల తాపానికి గురికాకుండా తరచూ నీరు, ORS తీసుకోవాలి.అవసరమైనప్పుడు విశ్రాంతి తీసుకుంటూ, రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలి.ప్రజల భద్రత కోసం నిరంతరం రోడ్లపై సేవలందిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని పేర్కొన్నారు.విధుల్లో అప్రమత్తతతో పాటు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ కూడా అత్యంత ముఖ్యమని ఎస్పీ స్పష్టం చేశారు.

## తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు





మచిలీపట్నం/క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడు కలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఇతర పోలీస్ అధికా రులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆదర్శప్రాయం.. ఎన్టీఆర్ ఆశయాలుఈ సంద ర్భంగా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన మహానేత అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో అద్వితీయం: వెండితెరపై అపూర్వ ప్రజాదరణ పొంది, రాజకీయాల్లోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి బాటలు సమా జంలోని పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని గుర్తుచేశారు.క్రమశిక్షణే ఆయుధం: ఎన్టీఆర్ జీవితం లోని క్రమశిక్షణ, సేవాభావం, అంకితభావం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ సిబ్బందికి ఎస్పీ పిలుపు:ఎన్టీఆర్ చూపిన సేవా మార్గంలో నడుస్తూ, ప్రజలకు మరింత జవాబుదారీగా, అంకితభావంతో సేవలు అందించాలి.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## కూటమి ప్రభుత్వ లక్ష్యం.. చెత్త రహిత సమాజం

**'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో బండి రామకృష్ణ పిలుపు**

**8వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఘనంగా పారిశుద్ధ్య కార్యక్రమం**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం పట్టణాలను, నగరాలను చెత్త రహితంగా, సంపూర్ణ పరిశుభ్రంగా మార్చడమే ధ్యేయంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమమే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అని జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ అన్నారు. మచిలీపట్నం నగర పరిధిలోని 8వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో కర్రీ మహేష్ ఆధ్వర్యంలో సుమారు రెండు కిలోమీటర్ల మేర నిర్వహించిన ఈ ప్రత్యేక క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీలు/కార్పొరేషన్లు) సహా, మన మచిలీపట్నం పరిధిలో కూడా ఈ నాలుగు వారాల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. పరిశుభ్రత అనేది కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, పౌరులందరి నిత్య జీవితంలో భాగం కావాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఆపరేషన్ క్లీన్ స్వీప్.. ముఖ్య ఉద్దేశాలివేచెత్త ప్రాంతాల తొలగింపు నగరాలు మరియు పట్టణాలలో ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్త కుప్పలను పూర్తిగా నిర్మూలించడం.డ్రైనేజీల ఆధునీకరణ – శుభ్రత: రాబోయే వర్ష కాలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగునీటి కాలువలు, నాలాలు మరియు బ్యాక్ లేన్లను యుద్ధప్రాతిపదికన శుభ్రపరచడం.ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ: ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్లను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడం.తడి-పొడి చెత్త విభజన: ఇళ్లల్లో, వాణిజ్య సముదాయాల్లో చెత్తను వేరు చేయడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, శాస్త్రీయమైన ఘన వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించడం.ముమ్మరంగా సాగిన పారిశుద్ధ్య పనులుకర్రీ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ పరిసర ప్రాంతాల్లో బండి రామకృష్ణ స్వయంగా పాల్గొని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కాలనీ వాసులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ క్లీన్ స్వీప్ ఉత్సవంలో జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు గడ్డంరాజు, కొట్టే వెంకట్రావు, తోట భాస్కర్, శాయన శివయ్య, సనకా భాస్కర్ రావు, త్రిపురారి తరుణ్, సోమిశెట్టి గోపాలకృష్ణ, కర్రీ ప్రకాష్, కర్రీ శ్యామ్, బచ్చు వెంకన్న బాబు, పట్నాల చంటిలతో పాటు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకు లు, వీరమహిళలు, జనసైనికులు, 8వ డివిజన్ ప్రజలు, ఆర్టీసీ కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## అంబరాన్ని అంటిన మహానాడు 2వ రోజు సంబరాలు

**ఎన్టీఆర్ జయంతితో పసుపుమయమైన క్లస్టర్ కేంద్రాలు.. కార్యకర్తల నడుమ ఘనంగా కేక్ కటింగ్స్**

**ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు — మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలతో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో భారీ నిర్వహణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక మహానాడు–2026 రెండో రోజు వేడుకలు మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో అపూర్వ ఉత్సాహం, ఉద్వేగభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు కూడా తోడవడంతో.. ద్వితీయ రోజు కార్యక్రమాలు నిఖార్సైన పసుపు పండుగను తలపించాయి.హైబ్రిడ్ విధానంలో.. 11 క్లస్టర్లలో భారీ ఎల్‌ఈడి స్క్రీన్లురాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ విధానంలో జరుగుతున్న ఈ మహానాడును కార్యకర్తలకు డిజిటల్‌గా చేరువ చేశారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని 11 క్లస్టర్లలో భారీ ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. క్లస్టర్ కేంద్రాలన్నీ పసుపు జెండాలు, ఎన్టీఆర్ చిత్రపటాలు, పార్టీ దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో కళకళలాడాయి. ప్రతి క్లస్టర్ పరిధిలో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కటింగ్స్ జరిపి, అన్నగారి సేవలను స్మరించుకున్నారు.డబుల్ ధమాకా: గొర్రెపాటి గోపీచంద్ జన్మదిన వేడుకలుఇదే వేదికలపై టిడిపి సీనియర్ నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ జన్మదిన వేడుకలను కూడా కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు క్లస్టర్లలో ఆయన స్వయంగా పాల్గొనగా, కేక్ కట్ చేసి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యకర్తల్లో జోష్ నింపిన సీనియర్ నేత కొనకళ్ల..రుద్రవరంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు పాల్గొని క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా, సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.క్లస్టర్ ఇంచార్జ్‌ల శంఖారావం:తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ ఆశయాల సాధనే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువతలో నూతనోత్తేజం నింపుతున్నారు.

మహానాడు దిశానిర్దేశంతో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తాం" అని క్లస్టర్ ఇంచార్జ్‌లు స్పష్టం చేశారువేడుకలకు వేదికైన ప్రముఖ కేంద్రాలు (క్లస్టర్లు):ప్రాంతం వేదికలు (కన్వెన్షన్ హాల్స్ / కళ్యాణ మండపాలు)మచిలీపట్నం రూరల్ లోకే గ్రాండ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్, రాధాదేవి కన్వెన్షన్ హాల్, శ్రీ బాల సరస్వతి కళ్యాణ మండపం.మచిలీపట్నం టౌన్ సువర్ణ కళ్యాణ మండపం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్, ఈశ్వర్ రెసిడెన్సీ, ఎస్ఎస్ఆర్ ప్రైమ్, శుభం కన్వెన్షన్, శ్రీ లలితా కన్వెన్షన్ హాల్, వై కన్వెన్షన్ హాల్.హాజరైన ముఖ్య నాయకులు & నిర్వాహకులు: ఈ భారీ కార్యక్రమాల్లో టిడిపి ప్రముఖులు గోపు సత్యనారాయణ (ప్రధాన కార్యదర్శి), మొటమర్రి బాబా ప్రసాద్ (కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు), బత్తిన దాస్ (జిల్లా కార్యాలయ కార్యదర్శి), కోస్తా మురళీకృష్ణ (జిల్లా అధికార ప్రతినిధి), పీవీ ఫణికుమార్ (బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్), డాక్టర్ అసిన్ బేగ్ (మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్), సలీం (నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు), కాగిత వెంకటేశ్వరరావు (రూరల్ పార్టీ అధ్యక్షుడు) లతో పాటు మాజీ కార్పొరేటర్లు దేవరపల్లి అనిత, చిత్తజల్లు నాగరాము, అన్నం ఆనంద్, దింతకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.విజయవంతం చేసిన క్లస్టర్ ఇంచార్జ్‌లు:కార్యక్రమ విజయవంతంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు పల్లపాటి సుబ్రహ్మణ్యం, వంకా...వంకా వెంకటేశ్వరరావుతలారి సోమశేఖర్‌తలారి రాంబాబుప్పాల ప్రసాద్‌లంకె హరికృష్ణకాగిత గోపాల్‌రావు వక్కపట్ల శ్రీనివాస్‌వెంకన్న, రియాజ్ పాషాహక్కు మంత్రి నాగేశ్వరరావుపిప్పళ్ల వెంకట కాంతారావు వీరి ఆధ్వర్యంలో సమన్వయంతో కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యంగా టిడిపి మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి మహానాడు 2వ రోజు వేడుకలను చారిత్రాత్మక విజయవంతం చేశారు.

## వైకాపా జోన్-3 ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మైలా రత్నకుమారి నియామకం



**మాజీ మంత్రి పేర్ని నానిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీటీసీ**

**చిన్న వయసులోనే బాధ్యతలు.. అభినందించిన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు యువత, మహిళల ఆకర్షణకు నిదర్శనంగా నిలుస్తూ, పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న కృతివెన్ను జడ్పీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారికి వైకాపా అధిష్ఠానం కీలక బాధ్యతలను అప్పగించింది. ఆమె సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం, వైకాపా జోన్-3 ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది.

ఈ నేపథ్యంలో మచిలీపట్నంలోని వైఎ స్ఆర్సిపి జిల్లా కేంద్ర కార్యాలయంలో గురువారం మైలా రత్నకుమారి... కృష్ణా జిల్లా వైఎ స్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య (నాని)ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక మొక్కను బహూకరించి, శాలువాతో సత్కరించి కృతజ్ఞత లు తెలియజేశారు.చిన్న వయసులోనే అద్భుత సేవలు పేర్ని నానిఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ మైలా రత్నకుమారిపై ప్రశంసల జల్లు కురిపించారు. అతి చిన్న వయసు లోనే కృతివెన్ను జడ్పీటీసీ సభ్యురాలిగా ప్రజల మన్ననలు పొందుతూ, పార్టీ బలోపేతానికి ఆమె అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు, ముఖ్యం గా మహిళలకు వైఎస్ఆర్సిపి ఎల్లప్పుడూ సముచిత స్థానం కల్పి స్తుంది. రత్నకుమారికి జోన్-3 ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా బాధ్యతలు అప్ప గించడం ఆమె నిబద్ధతకు దక్కిన గౌరవం. భవిష్యత్తులో ఆమె పార్టీ ప్రచార రంగంలో మరింత చురుకైన పాత్ర పోషిస్తారనే నమ్మకం ఉంది.– పేర్ని వెంకటరామయ్య (నాని), మాజీ మంత్రికృతజ్ఞతలు తెలిపిన రత్నకుమారితనపై నమ్మకంతో ఇంతటి పెద్ద బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, తనకు అండగా నిలిచిన జిల్లా పార్టీ అధ్యక్షుడు పేర్ని నానికి మైలా రత్నకుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఆశయాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను (పార్టీ సిద్ధాంతాలను) ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మైల.వీర్రాజు వైసిపి నాయకులు వైదాని వెంకట్రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ. బాపుజీ మాజీ సర్పంచ్మైల.రమేష్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని రత్నకుమారికి శుభాకాంక్షలు తెలిపారు.



## జగ్గయ్యపేటలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో విద్యుత్ శాఖ ఘోర వైఫల్యం



జిల్లా వినియోగదారుల రక్షణ మండలి ప్రతినిధి కర్లపాటి

**శ్రీనివాసరావు ఆక్షేపణ**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

మంగళవారం రాత్రి జగ్గయ్యపేటలో గాలి వాన బీభత్సం తో నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను బుధవారం అర్ధరాత్రి వరకు కరెంటు సరఫరా పునరుద్ధరించడం లో విద్యుత్ శాఖ ఘోరంగా వైఫ ల్యం చెందిందని జిల్లా వినియోగదారుల రక్షణ మండలి ప్రతినిధి కర్లపాటి వెంకట శ్రీనివాస రావు ఆక్షేపించారు.

గురువారం ఆయన విడు దల చేసిన ఒక ప్రకటనలోజగ్గయ్యపేట అర్బన్ మరి యు రూరల్ పరిధిలో షుమారు 24 గంటల పాటు తలెత్తిన సుదీర్ఘ విద్యుత్ కోతపై జిల్లా విని యోగదారుల రక్షణ మండలి ప్రతినిధి, రాష్ట్ర వినియో గదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) ఉపాధ్యక్షులు కర్లపాటి ఒక ప్రకటనలో తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయలేకపోవడం విద్యుత్ శాఖ సేవలందించడంలో (సర్వీస్ డెలివరీ) పూర్తిగా విఫల మైంది అనడానికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా స్థానిక అధికారుల పనితీరు ఉందని ఆక్షేపించారు.ముఖ్యంగా, ఇంత పెద్ద ఎత్తున విద్యుత్ నిలిచిపోయినప్పుడు స్థానిక వినియోగదారులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు తమ బాధ్యతను పూర్తిగా విస్మరించారని ఆయన ధ్వజమెత్తారు.

లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో గానీ, ఇతర మాధ్యమాల్లో గానీ అసలు విద్యుత్ ఎప్పుడు వస్తుంది? సమస్య ఎక్కడ వచ్చింది? అనే విషయాలపై ఒక చిన్న అధికారిక బులిటెన్ కూడా విడుదల చేసి ప్రజలకు సమాచారం ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు."వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం నాణ్యమైన సేవలను అందించకపోవడం తీవ్రమైన నేరమన్నారు. విద్యుత్ శాఖ ప్రజల నుండి సకాలంలో బిల్లులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ, సేవలందించడంలో చూపించడం లేదన్నారు. తీవ్రమైన ఎండల కు తోడు దాదాపు 24 గంటల పాటు కరెంట్ లేకపోవడంతో చంటిపిల్లలు, వృద్ధులు, మరియు అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు తీవ్ర నరకయాతన అనుభవించారని." ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గాలివానలు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకపోగా, సమస్య వచ్చాక పునరుద్ధరణలో మరియు ప్రజలకు సమాధానం చెప్పడంలో ఘోరంగా విఫలమైన జగ్గయ్యపేట అర్బన్, రూరల్ విద్యుత్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు లేఖ వ్రాసినట్లు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్, బిజెపిల జేబు సంస్థగా ఈ డి.

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.నాగమణి.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయిగూడెం

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఆర్ఎస్ఎస్, బి జె పి ల జేబు సంస్థగా మారిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి అన్నారు. బుట్టాయగూడెంలో గురువారం కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇంటిపై ఈడి దాడులు చేయటాన్ని తప్పుపట్టారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి చర్యలు చేపడుతున్నారని, దీనికి సిపిఎం పార్టీ భయపడేది లేదన్నారు. ఈ డి స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సింది పోయి బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు జేబుసంస్థగా మారి, కక్ష సాధింపులు చేపడుతున్నారని విమర్శించారు. ఇటువంటి దాడులను తిప్పి కొట్టాలని వారన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు అయిన తర్వాత అడ్డగోలుగా పెరిగిన పెట్రోల్, గ్యాస్ రేట్లు సామాన్య ప్రజలకి భారంగా మారుతుందని, వీటిని తగ్గించాల్సిన కేంద్ర ప్రభుత్వం. వాటి మీద ఎటువంటి చర్యలు చేపట్టకుండా సామాన్య ప్రజలు నడ్డి విరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు పోలోజు నాగేశ్వరావు, కారం ముత్యాలరావు, రూతు, అక్కమ్మ, రాధా, బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఉచిత కార్డియాలజీ మెగా మెడికల్ క్యాంపు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

యుగ పురుషుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఏలూరు పవర్పేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉచిత కార్డియాలజీ మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.విజయవాడకు చెందిన ఒమేగా హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో గుండె సంబంధిత పరీక్షలు, ఈసీజీ, 2డి ఎకో, బీపీ, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు.పేదలకు ఖరీదైన వైద్య సేవలను ఉచితంగా అందించాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.ప్రతి వారం ఉచిత వైద్య శిబిరాలతో పాటు నెలకు ఒకసారి ప్రత్యేక మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, క్లస్టర్ మరియు డివిజన్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత



ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

వేలేరుపాడు మండలం తాటుకూరుగుమ్మ కాలనీకి చెందిన పోసారపు కృష్ణయ్య అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 36 వేల రూపాయలు చెక్కును గురువారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో విధమైన సహాయ సహకారాలు పుష్కలంగా అందుతున్నాయని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో సైతం కూటమి ప్రభుత్వమే నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేయగలుగుతుందని పేర్కొన్నారు. పునరావాస ప్రాంతాల్లో సైతం యుద్ధ ప్రాతిపదికన కాలనీల నిర్మాణాలు చేపడుతున్నారని ప్రతి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పరిహారాలతో పాటు గృహ నష్టపరిహారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్య విషయంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం చేదోడుగా నిలిచి అప్పన్న హస్తం అందిస్తుందని అందులో భాగంగానే నేడు కృష్ణయ్యకు 36 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పలువురు పాల్గొన్నారు.

## 24 గంటల్లో రూ.5 లక్షల సీఎం సహాయం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం కనసానపల్లి గ్రామానికి చెందిన శివయ్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా, 24 గంటల్లోనే రూ.5 లక్షల ఎల్వోసీ చెక్కు మంజూరైంది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంజీవని కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఏటా 60 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) యొక్క జయంతి నీ పురస్కరించుకుని జయంతి వేడుకలు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిఖ్యాత నటసార్వ భౌమ, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఘన నివాళులు అర్పించారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, యొక్క ఆదేశాల పై నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఏలూరు



జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ జి. ముని రాజా ముఖ్య అతిథిగా పాల్గొని, ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ కీర్తి సజీవం అదనపు ఎస్పీ జి. మునిరాజా అన్నారు.ఈ సందర్భంగా ఏఆర్ అదనపు ఎస్పీ జి. మునిరాజా మాట్లా డుతూ నందమూరి తారక రామా రావు సేవలను కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి గుర్తింపు స్వర్గీయ నందమూరి తారకరామారావు కేవలం ఒక నటుడు, రాజకీయ నాయకుడు మాత్రమే కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని, పేదల పెన్నిధి విప్లవాత్మక సంక్షేమం నాడు ఆయన ముఖ్య మంత్రిగా ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు సమాజంలోని పేద, వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి ఎంతో తోడ్పడ్డా యని, ఆ పరిపాలనా సంస్కరణలు నేటికీ ఆదర్శ ప్రాయమని కొనియాడారు. సినిమా రంగంలో పౌరాణిక, జానపద, సామాజిక పాత్రలతో ప్రజల హృదయాల్లో దేవుడిగా నిలిచి పోయారని, రాజకీయా ల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ప్రభంజనం సృష్టించి ప్రజా నాయకుడిగా చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. ఆయన చూపిన ప్రజాసేవా మార్గం భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ వెంకటేష్, ఏఆర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్కి పుష్పాంజలి సమర్పించారు.

## తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఘనత ఎన్టీఆర్‌ది.

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్..



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాములు నాయక్ అన్నారు. కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం ఎన్.టి..రామారావు 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఐటీడీఏ కార్యాలయంలో పిఓ రాములు నాయక్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. రాములు నాయక్ మాట్లాడుతూ, డా. నందమూరి తారకరామారావు తెలుగు జాతి గర్వకారణమని, రాజకీయాల్లోనే కాకుండా సామాజిక సేవా రంగంలో కూడా విశిష్ట ముద్ర వేసిన మహానుభావుడని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలు, గిరిజనులు మరియు గ్రామీణ ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు.అలాగే తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు డా. నందమూరి తారకరామారావు విశేష కీర్తి తీసుకొచ్చారని, ప్రజాసేవలో ఆయన చూపిన అంకితభావం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. ప్రభుత్వ సేవలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఏ. అధికారులు,, సిబ్బంది పాల్గొని డా. నందమూరి తారకరామారావుకు ఘన నివాళులు అర్పించారు.

## బడిపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఎన్‌రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

బడిపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు రూరల్ మండలంలోని అగర్రు, చిట్టియ్యవానిగారు, చందపర్రు గ్రామాలలో మండల విద్యాశాఖాధికారి–1 వీరాస్వామి , మండల విద్యాశాఖాధికారి–2 శర్మ ఆధ్వర్యంలో ఎన్‌రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ డ్రైవ్‌లో భాగంగా ముగ్గురు కాన్వెంట్ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వివిధ మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, అలాగే పీఎం శ్రీ పాఠశాల ప్రత్యేకతలను తల్లిదండ్రులకు వివరించారు.అదేవిధంగా, అనుమతులేని ప్రైవేట్ పాఠశాలల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తమ పిల్లలను చేర్పించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. అనుమతులేని పాఠశాలల్లో చదివితే విద్యార్థులు భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని తెలిపారు.అలాగే, అదనపు తరగతులకు అనుమతి లేకుండా అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్చుకునే పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ పి.పి. వెంకన్నబాబు, శ్రీ పిల్లి శ్రీనివాస్, శ్రీ సత్యనారాయణ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

మండలంలో పలుచోట్ల స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కొమ్ముగూడెం సెంటర్ నందు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు (అన్న ఎన్టీఆర్) జయంతి వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ యంద్రప్రగడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి, బుట్టాయగూడెం మండల



పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కొమ్ముగూడెం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలను, పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలను గుర్తుచేసుకొని, కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు ఆలపాటి ఫణి కిషోర్, గద్దె అబ్బులు,జారం చాందిని, మనెల్లి బాలు, కుందుల శ్రీను, నల్లూరి కృష్ణ మోహన్, ముళ్ళపూడి మునెంద్ర, వానపల్లి నాగరాజు, మాటూరి ముసలయ్య, కేరం వెంకటేష్, ఉందుర్తి కుటుంబరావు తో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలతోనే భావి తరాల భవిష్యత్తు బంగారుమయం

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

భావి తరాల భవిష్యత్తును బంగారుమయం చేసే సమర్థత తెలుగుదేశం పార్టీకే ఉందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమం అనంతరం ప్రజలకు, పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, ఎన్టీఆర్ వంటి మహానుభావుడు



ఆంధ్రప్రదేశ్‌లో జన్మించడం తెలుగు ప్రజల అదృష్టమని అన్నారు. ఆయన ఆలోచనలతో పుట్టిన తెలుగుదేశం పార్టీని విజయపథంలో ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు, నారా లోకేష్‌లకు పార్టీ కార్యకర్తలు మరింత సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో పార్టీని మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.భావి తరాల సంక్షేమం కోసం నిజమైన ఆలోచనతో పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశమేనని ఎమ్మెల్యే చంటి పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజలంతా టిడిపికి సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, కో–ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరావలి, క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

మండల కేంద్రమైన వేలేరుపాడు తో సహా పలు గ్రామాలలో గురువారం స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ విధంగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇదే విధంగా భూదేవిపేట ప్రధాన కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పాలతో అభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇంకా కన్నయ్య గుట్ట, రుద్రం కోట, మేడేపల్లి తదితర గ్రామాల్లో సైతం ఎన్టీఆర్ చిత్రపటాలకు పార్టీ శ్రేణులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీ



య నందమూరి తారక రామారావు వేనని కొనియాడారు. పేదల అభ్యున్నతికి పలు పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మారుమూల పల్లెల్లో వెలుగులు నింపిన ఘనత ఎన్టీఆర్ దేనని, ఈ విధంగా ఆయన చేసిన ప్రజా ఆమోద కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద వర్చువల్ మహానాడు కార్యక్రమానికి ఎన్టీఆర్ జయంతి వేడుకలకు సంయుక్తంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు అందరికీ భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్ర



మాలలో అధ్యక్షుడు అశోక్, నాయకులు కట్టం రాంబాబు నోపా శ్రీరాములు, శాఖమూరి సంజీవులు, కొమ్మన వెంకటేశ్వర్లు, పసుపులేటి లక్ష్మయ్య, ముత్యాలరావు, కుక్కునూరు రాంబాబు, బేటి శ్రీను, చిట్టిపోతుల పోసి, సత్తిబాబు అమరవారపు వెంకన్న, చాపర్ల శ్రీనివాస్ తదితరులంతా పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మత పెద్దల సందేశాలను ఆలకించారు. అనంతరం తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేసి, సంప్రదాయం ప్రకారం కుర్బానీ నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా భావించే ఈ పండుగ సందర్భంగా పేదలకు, బంధువులకు మాంసాన్ని పంచిపెట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఉత్సాహంగా మహానాడు ముగింపు ఉత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో పసుపు పండుగ అయిన మొదటి రోజు మహానాడు ఉత్సవాలు గురువారం ఉత్సాహంగా, ఉల్లాసంగా రెండో రోజున ముగిశాయి. చరిత్రలో తొలిసారిగా క్లస్టర్ల వారీగా అత్యంత వైభవంగా మహానాడు నిర్వహించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పిలుపునందుకొని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నేతృత్వం జరిగాయి. పోడూరు మండలం పరిధిలో క్లస్టర్––1లోని ఏడు గ్రామాలకు కవిటం గ్రామంలో కెనాల్ రోడ్డు పక్కనున్న ఖాళీ స్థలంలో జరిగింది . యలమంచిలి మండలంలో క్లస్టర్–2లోని 18 గ్రామాలకు దొడ్డిపట్ల గ్రామ కళ్యాణమండపంలో, క్లస్టర్–3లోని 14 గ్రామాలకు యలమంచిలి గ్రామంలోని తమ్మినేడి నరసింహారావు లేఔట్‌లో నిర్వహించడం జరిగింది. పాలకొల్లు పట్టణంలో క్లస్టర్–4లో 1 నుంచి 16 వార్డుల వరకు బ్రాడీపేట బైపాస్‌లోని రామచంద్ర గార్డెన్‌లో, క్లస్టర్–5లో 17 నుంచి 31 వార్డులు, టిడ్కో వార్డులకు లైన్స్ కమిటీ హాల్‌లో కార్యక్రమాలు జరిగాయి.

పాలకొల్లు మండలంలో క్లస్టర్–6లో ఏడు గ్రామాలకు బగేశ్వరం సూర్య తేజ కళ్యాణ మండపంలో, మరో 12 గ్రామాలకు చందపర్రు రోడ్డులోని ఎస్ఎస్ఎస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు రోజుల పాటు జరిగిన ఈ మహానాడు కార్య క్రమాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమ స్థలాలు పసుపు జెండాలు, పసుపు తోరణాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.





ముగింపు ఉత్సవం రోజున .పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అధిక సంఖ్య లో మహిళానాయకురాలు పసుపు చీరలు, పురుషులు పసుపు చొక్కాలు లో నాయకులు, కార్యకర్తలు ధరించి రావడంతో ప్రాంగణమంతా పసుపు మయంగా మారింది.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 29, మే 2026

# కాకినాడ కలెక్టరేట్‌లో ఘనంగా మహానటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి

- స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహా నటుడిగా తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుక గురువారం కాకినాడ కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పర్యాటక, సెట్రాజ్ శాఖల అధికారులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా, పేద ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ అంకిత భావంతో, కృషితో రెవెన్యూ వ్యవస్థలో ఒక పెద్ద విప్లవాత్మక మార్పును తీసుకువచ్చారన్నారు. అప్పటివరకు ఉన్న తాలూకా వ్యవస్థ స్థానంలో 'మండల వ్యవస్థను' ప్రవేశపెట్టి, పరిపాలనలో రెవెన్యూ రంగాన్ని ప్రజలకు మరింత మరింత చేరువలోకి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో వినూత్న మార్పులు తీసుకువచ్చిన ఘనత పూర్తిగా ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా, ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లు, సమస్యలు ఎదురైనప్పటికీ వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని, ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేశారన్నారు. ఆయన వేసిన ఆనాటి పునాదుల ఫలితంగానే, నేడు మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఆ సంస్కరణల ప్రయోజనాలను ఈరోజు మనం అనుభవిస్తున్నామని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజలందరూ ఎన్టీఆర్ ఆశయాలను, లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేసి మన రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దు కోవాలన్నారు. ప్రతి పేద కుటుంబం కూడా పేదరికం నుండి బయటపడాలన్నారు. తలసరి ఆదాయంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో నిలవాలి అంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇందుకు అందరూ కృషి చేయాలన్నారు. 'స్వర్ణాంధ్ర సాధన' కోసం ఏవైతే లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తున్నామో, వాటిని పూర్తిగా అర్థం చేసుకుని, ప్రతి సంవత్సరం 15 శాతం అభివృద్ధి రేటును సాధించేలా అధికారులు, సిబ్బంది అందరూ కూడా అంకితభావంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడని కొనియాడారు. వెండితెరపై నటుడిగా, దర్శకుడిగా తిరుగులేని ప్రస్థానాన్ని సాగించి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్నారని గుర్తు చేశారు. పురాణ పాత్రల్లో శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, కర్ణుడు వంటి పాత్రలకు ఆయన ప్రాణప్రతిష్ఠ చేశారని, చలనచిత్ర రంగానికి ఆయన చేసిన సేవలకు గాను పద్మశ్రీ పురస్కారం, జాతీయ చలనచిత్ర అవార్డులు వరించాయని జేసీ పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ సరికొత్త చరిత్ర సృష్టించారని జేసీ తెలిపారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, అత్యంత స్వల్ప కాలంలోనే అధికారంలోకి వచ్చి నాలుగు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలు అందించారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం మంచి పరిపాలన దక్షితతో పని చేశారని జేసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి, జెడ్పీ సీఈవో లక్ష్మణ రావు, పెద్దాపురం ఇన్చార్జి ఆర్డీవో ఎన్.శ్రీధర్, సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేస్వరరావు, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, జెడ్పీ ఏవో ఎం.బజ్జిబాబు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆస్పత్రి వైద్య సేవలు అత్యంత ప్రశంసనీయం

- రూ. 20లకే స్పెషలిస్ట్ వైద్య సేవలు అందించడం గొప్ప శుభ పరిణామం
- ఆస్పత్రిలో నూతన లాప్రోస్కోపిక్, ఎండోస్కోపి సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్**

జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిరప్రసాద్ గురువారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న కోరమాండల్ ఆస్పత్రిని సందర్శించారు. ఇందులో భాగంగా ఆస్పత్రిలోని ఎమ్.ఆర్.ఐ విభాగాన్ని, ఐ.సి.యు., ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ (చిన్న పిల్లలు), దంత, నేత్ర వైద్య వార్డులను జిల్లా కలెక్టర్.. కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన "లాప్రోస్కోపిక్, ఎండోస్కోపి" విభాగాలను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ఇటువంటి కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వంతో భాగస్వామ్యం అయినప్పుడే సంపూర్ణ ఆరోగ్య సమాజం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. కోరమాండల్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా నిత్యం 500 మందికి, ఏడాదికి సగటున 1.20 లక్షల మందికి పైగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇటీవల ఈ ఆస్పత్రిని విస్తరించి, 60 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడం శుభపరిణామమని కొనియాడారు. కేవలం రూ.20కే నామమాత్రపు కన్సల్టేషన్ ఫీజుతో ఎంతమంది స్పెషలిస్ట్ డాక్టర్లనైనా సంప్రదించే సదుపాయం కల్పించడం, దీని ద్వారా రోజుకు 600 నుండి 700 మంది పేద ప్రజలు వైద్య సేవలు పొందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనే సి.ఎస్.ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులను అత్యంత సమర్థవంతంగా, అంకితభావంతో వినియోగిస్తూ వైద్య రంగంలో సరికొత్త మైలురాయిగా నిలిచిన కోరమాండల్ ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మార్కెట్ ధరతో పోలిస్తే మూడింట ఒక వంతు ధరకే మందులు, డయాగ్నస్టిక్ పరీక్షలు అందించడం సంతోషకరమన్నారు. మురుగప్ప గ్రూపునకు చెందిన ఎ.ఎమ్.ఎమ్ ఫౌండేషన్ లాభాపేక్ష లేకుండా సామాన్యుడికి చేరువగా ఈ ఆస్పత్రిని నిర్వహించడం అభినందనీయమని, ఈ ఆస్పత్రి విస్తరణ ద్వారా ఇకపై ఏడాదికి సుమారు 5 లక్షల మందికి నాణ్యమైన వైద్యం అందుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోరమాండల్ ఇంటర్నేషనల్ కర్మాగారాన్ని సందర్శించారు. ప్లాంటులోని "బర్డ్స్ ప్యారడైజ్" ను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రక్రియ, పనితీరుపై అధికారులు డిజిటల్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు.

**బాలికలకు ఋతు పరిశుభ్రత కిట్ల పంపిణీ:**

నేడు 'మే 28' ప్రపంచ ఋతు పరిశుభ్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట హైస్కూల్ బాలికలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఋతు పరిశుభ్రత కిట్లను మరియు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. మహిళలు, బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతపై కోరమాండల్ సంస్థ తీసుకుంటున్న ఇటువంటి సామాజిక బాధ్యతాయుతమైన చర్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కొనియాడారు. పర్యావరణ పరిరక్షణకు కోరమండల్ బర్డ్ పారడైజ్ కీలక పాత్ర.. కోరమండల్ "బర్డ్ పారడైజ్" ను సందర్శించిన జిల్లా కలెక్టరు, అక్కడి వాతావరణం, సౌకర్యాలను పరిశీలించి పర్యావరణ పరిరక్షణకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఇక్కడకు ఇతర ప్రాంతాల నుంచి "వలస పక్షులు" రావడం ఆనందంగా ఉందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణ ఒక భాగం అని, సహజ వనరులను, ముఖ్యంగా నీటిని పరిరక్షించాలని, ముందు తరాలకు చక్కటి వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**బాలికలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్:**

కోరమండల్ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ బాలికలతో మాట్లాడుతూ పి.వి.సింధూ, ఎర్రాజి జ్యోతి వంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు పలికారు. వ్యాయామం, క్రీడలలో నూటికి నూరు శాతం బాలికలు ఉత్సాహంగా పాల్గొని విజయాలు సాధించాలన్నారు. ప్రతి బాలికా ఐరన్ అధికంగా గల ఖర్జూరము వంటి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎమ్.జ్ఞానసుందరం, సీఎంఓ డా.ప్రబోధ్ కుమార్, యూనిట్ హెడ్ కె.జగన్నాథమ్ సీనియర్ జీ.ఎమ్. (హెచ్.ఆర్) పి.పద్మనాభం, ఐసీడీఎస్ సీడీపీవో వై.లక్ష్మి, ఎ.జి.ఎమ్. (సి.ఎస్.ఆర్) వంశీకృష్ణ, ఏ.ఓ సి.హెచ్ సురేష్ బాబు, యశోద కృష్ణ, పీఆర్ఓ వి.రవికుమార్, జి.వి.సాయి కృష్ణ ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబనికి పెద్ద కర్మకు క్వింట బియ్యం అందించిన పాస్టర్ యేసు రత్నం

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం**

మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ ప్రత్తిపాక గ్రామంలో పెద్ద కన్నరావు గత నెల పాముకాటుకి గురై మరణించిన కుటుంబ నికి, పెద్ద కర్మకి, బిసి కాలనీకి చెందిన పాస్టర్ యేసు రత్నం క్విశీట బియ్యంను వితరణగా అందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్టరామారావు ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటశీజయరాజు కుటుంబశీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పినరయి విజయన్‌పై ఈడీ దాడులకు నిరసనగా సీపీఎం ధర్నా



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం అగ్రనేత పినరయి విజయన్ నివాసాలపై కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అప్రజాస్వామికంగా జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ స్థానిక రేకపల్లి జంక్షన్ వద్ద సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు. సత్తిబాబు ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఈడీ వైఖరిని నిరసిస్తూ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ కేరళ లో కాంగ్రెస్ కుమ్మక్కై ఈడిని ఉసుగోల్పి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే దర్యాప్తు సంస్థలను అస్త్రాలుగా వాడుకుంటోందని మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురి చేసేందుకే ఇటువంటి దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటి కైనా కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల దుర్వి నియోగాన్ని, ప్రజాస్వామ్యంపై దాడులను తక్షణమే ఆపాలనీ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం మానుకోకపోతే ప్రజాస్వామ్యవాదులను, ప్రజలను సమీకరించి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్లది రమేష్, మండల నాయకులు శ్రీరపు తాతబాబు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, శాఖ కార్యదర్శి కాంతారావు, ప్రకాష్ రావు, శ్రీను, సోడి మల్లయ్య, పిఎన్ఎమ్ జిల్లా నాయకులు సిహెచ్ సుబ్బారావు, పిసా కమిటీ సారా పాండురాజు, శాఖ కార్యదర్శి వేటగాని సూరి, స్థానిక కమిటీ పార్టీ కార్యకర్తలు మరియు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అపస్మారక స్థితి వ్యక్తికి ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు

## ఫోటో గమనించి వ్యక్తి ఎవరనేది తెలుసుకోండి



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని 108 సహాయంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించడంతో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్ తక్షణ చర్యలు చేపట్టి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ మేరకు గురువారం కుయ్యేరు గ్రామంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న ఒక వ్యక్తిని గమనించి స్థానిక గ్రామస్తులు 108 కి సమాచారం ఇవ్వడంతో ఆ వ్యక్తిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ అప్రమత్తమై అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి తక్షణ వైద్య సేవలు అందించారు. కొంతసేపటికి ఆ వ్యక్తి స్పృహలోకి వచ్చి వచ్చిన వెంటనే డాక్టర్లు పదేపదే ఎవరు ఎక్కడ అనే సమాచారం అడగగా కేవలం అంగర ,మండపేట,అనే రెండు గ్రామాల పేర్లు చెప్పడం జరిగిందని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు.దీంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి అతను ఇచ్చిన కొద్దిపాటి సమాచారంతో అంగర, మండపేట ,ఏరియా ప్రాంతాల చెందిన వ్యక్తిగా ఉండవచ్చని సూపర్డెంట్ స్థానిక మీడియాకు సమాచారం అందజేశారు. ఫోటోలో ఉన్న వ్యక్తిని ఎవరైనా గమనించి వారు బంధువులు కానీ, కుటుంబ సభ్యులకు కానీ సమాచారం తెలియజేయవచ్చునని ఆయన పేర్కొన్నారు.

# తెలుగు జాతి గర్వకారణం ఎన్టీఆర్

- అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు
- కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్**

స్వర్గీయ నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా కాకినాడ రూరల్ క్లస్టర్ ఇంచార్జ్ 4 పేరాబత్తుల లోవబాబు, ఆధ్వర్యంలో ఆర్‌టిఓ ఆఫీస్ ఎదురుగా సహకార శ్రీ నిలయం కళ్యాణ మండపంలో మహానాడు రెండవ రోజు సందర్భంగా గన్ని కృష్ణ , కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ బాబి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకి సాల్వతో సత్కరించారు, గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. అనంతరం కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) మాట్లాడుతూ మహానాడు రెండవ రోజు ఎంతో విశిష్టమైనదని, తెలుగు జాతి అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రాంతీయ పార్టీ టిడిపి మాత్రమేనని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతిందని, పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవడం, రాజధాని అంశంపై ప్రజలు ఇబ్బందులు పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. అలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకురావాలనే సంకల్పంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి భారీ మెజారిటీతో పట్టం కట్టారని చెప్పారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు రావడం తెలుగువారి సామర్థ్యానికి నిదర్శనమన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలను విశాఖపట్నంకు తీసుకురావడం, రాయల్ ఎన్ఫీల్డ్ వంటి ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ మహిళా సాధికారతకు బాటలు వేసిన మహానేత అని, మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం వంటి సంస్కరణలు ఆయన ప్రారంభించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో నారా లోకేష్ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. "కార్యకర్తలే అధినేత" అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని టిడిపి నేటికీ కొనసాగిస్తోందని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, డైరెక్టర్ పోస్టులు, ఎండోమెంట్స్ కమిటీలు, మైనారిటీ కమిటీలు, అర్బన్ సెంటర్స్ తదితర పదవుల్లో పెద్దఎత్తున అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఆయనతోపాటు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, 3వ వార్డు ఇన్చార్జ్ యాళ్ళ రాజా, మేక లక్ష్మణరావు, బోల కృష్ణమోహన్,తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవు వెంకన్న, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కౌజు నెహ్రూ, మాసినేని గంగయ్య, గేసాల శ్రీను, నురుకుర్తి వెంకటేశ్వరరావు, పితాని అప్పన్న, కంచిమర్తి లావణ్య, వాసిరెడ్డి ఏసుదాసు, దవులూరు కృష్ణ కాంత్, అభిరామ్‌చౌదరి, సందీప్‌చౌదరి, మార్కం దేయులు, దాసరి దొరబాబు, తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలపై దాడులు.. పట్టించుకోని ప్రభుత్వం

- మహిళాసెక్యూరిటీ గాడ్స్ దాడిపై జరిగిన కేసు విచారణ పూర్తి చేసి తక్షణమే వారిని అరెస్టు చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని,మహిళలపై దాడులు జరుగుతున్న పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ విమర్శించారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గాడ్స్ యూనియన్ AITUC అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కే.వీ రామయ్య అధ్యక్షతన గురువారం ఉదయం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జిజిహెచ్ మెయిన్ గేటు వద్ద మహిళలపై జరుగుతున్న దాడులపై నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు మహిళా శ్రేయస్సు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తామని, మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ కూటమి ప్రభుత్వాన్ని గొప్ప గొప్ప మాటల చెప్పారు కానీ పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా కనబడుతుందని మహిళలపై దాడులు జరుగుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని దీనికి ఉదాహరణ మార్చి 6వ తేదీన ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జీజీహెచ్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా, సెక్యూరిటీ గార్డ్స్ ను కులం పేరుతో దూషించి రామలక్ష్మి, కాటూరి రాజులపై GGH ఆసుపత్రిలో పనిచేస్తున్న సేరు దుర్గ, ఆర్ఎంసి లో పనిచేస్తున్న తన చెల్లి సేరు శివగంగా, వారి కుమారులు కొంతమంది రౌడీలను తీసుకొచ్చి దాడి చేయించడం జరిగింది. దాడి చేయించి ఏమీ ఎరగనట్టు దీక్షలు చేయడం సిగ్గుచేటు. ఈ దాడి జరిగి సుమారు మూడు నెలలు కావస్తున్న ఇప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని, దాడి చేసిన వారికి కొమ్ముకాస్తున్నారని ఆయన అన్నారు. జరిగిన సంఘటనపై ఇప్పటివరకు ప్రజా ప్రతి నిధులు జోక్యం చేసుకోలేదని మహిళా సమస్యలు పట్టించుకోవడంలేదని, కేసును నీరుగాచే విధంగా వ్యవహరిస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జిజిహెచ్ లో మార్చి 6 జరిగిన మహిళా సెక్యూరిటీ గార్డ్స్ రామలక్ష్మి కాటూరి రాజులపై కేసును పూర్తిస్థాయిలో విచారణ పూర్తి చేసి తక్షణమే దోషులను అరెస్టు చేసి వారికి న్యాయం చేయాలని, దాడికి గురైన వారిని విధులు నిలుపుదల చేసి దాడి చేసిన వారిని వీధుల్లోకి తీసుకోవడం ఇది కేవలం రాజకీయ కుట్రని, మహిళా సెక్యూరిటీ గార్డ్స్ ను బలంగా కొట్టడంతో ఇప్పటికీ తీరధర ఇబ్బందులకు గురవుతుందని, దోషులను తక్షణమే అరెస్టు చెయ్యకపోతే జిజిహెచ్ సెక్యూరిటీ గార్డ్స్ ఆధ్వర్యంలో దఫా దఫా లా ఉద్యమ నిరసనలు నిర్వహిస్తామని ప్రసాద్ అన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ గారికి, శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ వారికి వినతిపత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, మధు, కాటూరి రాజు, రామలక్ష్మి, రమణమ్మ, జాన్ బాబు, శ్రీవల్లి, ప్రశాంతి, బొడ్డు రేవతి, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ విజయన్ నివాసాలపై ఇడి దాడులకు నిరసనగా సిపిఎం ధర్నా

## అవినీతిపరులతో నిండిన బీజేపీకి అందరూ అలాగే కనిపిస్తున్నారు

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

కేరళం మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ నివాసాలపై కేంద్ర ప్రభుత్వ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులకు నిరసనగా సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జి, నగర కమిటీ సభ్యుడు కె సత్తిరాజులు మాట్లాడుతూ బీజేపీ వాషింగ్ మెషిన్ రాజకీయాలు మానుకోవాలని దుయ్యబట్టారు. బీజేపీ అవినీతి, కుంభకోణాల బండారాన్ని బయట పెడుతుంది సిపిఎం అని గమనించాలన్నారు. మోడీ అధికారం చేపట్టిన 12 ఏళ్ళ కాలంలో ఇడి, సిబిఐ, ఎన్ఐఎ వంటి రాజ్యాంగ వ్యవస్థలను ప్రతిపక్ష పార్టీల నేతలపై దాడులకు, లొంగదీసు కోవడానికి దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఇతర పార్టీల్లో ఉన్నప్పుడు అవినీతిపరులు, బీజేపీలో చేరగానే సచ్ఛీలురుగా మారిపోతారా అని ప్రశ్నించారు. ధర్నాకు అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు మద్దతు పలికి ప్రతిపక్షాలను, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని, మీడియాను గొంతు నొక్కడమే బీజేపీ విధానంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, దుంపల ప్రసాద్, చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, ఎం హరనాథ్, కె వీరబాబు, అనపర్తి ఏడుకొండలు, సిహెచ్ సతీష్ ,కె చిట్టిబాబు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**

మండలంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక పాత మసీదు ఆవరణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజంలో అందరూ సమానంగా ఉండాలని సందేశమిచ్చారు. పెద్దల పేరుమీద కుర్బానీలు నిర్వహించి వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థనలు చేశారు. అలాగే ప్రతి ముస్లిం పవిత్ర స్థలమైన మక్కాను దర్శించుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఐదు పూటల నమాజ్ చేయడం ద్వారా అల్లాను స్మరించాలని, పవిత్ర ఖురాన్‌లో చెప్పిన సద్గుణాలు, మానవత్వం, నీతి గురించి చిన్న కథల రూపంలో ముస్లిం సోదరులకు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు, చిన్న పిల్లలు, పెద్దలు, యువకులు పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.

# ఘనంగా డా.నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

## - : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డా.ఎన్టీఆర్ సేవలు అజరామరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు సేవలు అజరామరమని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, లేబర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ నాగభూషణం, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఓబులమ్మ, డిఆర్ఓ ఏ.మలోల, రచయిత మరియు కవి ఏలూరి ఏంగన్న, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఇందులో ముందుగా జిల్లా ఇంచార్జి కలెక్టర్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్, డైరెక్టర్లు, డిఆర్ఓ, తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జీవిత చరిత్రకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను వారు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలుతో ఎన్నో సేవలు చేశారని, ఆయన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు మరువలేని ఒక మహా నాయకుడు, గొప్ప వ్యక్తి అని అన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అపారమైన గౌరవం కలిగిన వ్యక్తి అని, దేశవ్యాప్తంగా తెలుగు జాతికి ప్రత్యేక గౌరవం తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ సందర్భంగా అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, లేబర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ నాగభూషణం, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఓబులమ్మ, తదితరులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ ఎంతో గొప్ప వ్యక్తి అని, ఆయన సేవలను మరువలేనివన్నారు. ఎన్టీఆర్ బాల్యం, సినీ జీవితం, రాజకీయ జీవితం, ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ తెలుగు వారి జీవితాల్లో చెరిగిపోని ముద్రవేశారని, ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలన్నారు. తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానటుడు, మహానాయకుడు, ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, పేద ప్రజల ఆశాకిరణం అయిన నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఇందులోభాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య ఆల్ ఇండియా ఎస్సి, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర జనరల్ సెక్రెటరీ రవిశంకర్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, తహసీల్దార్లు శేషారెడ్డి, రాజా, అరుణ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ అనే పేరు వినిపిస్తుంటుంది

## -ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఎంపీ అంబిక, అర్బన్ ఎమ్మెల్యే

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఆర్ట్స్ కళాశాల, జడ్పీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో జయంతి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, అర్బన్ అబ్జర్వర్ దేవేంద్రప్ప వందలాది మంది కార్యకర్తల నడుమ జైఎన్టీఆర్ నినాదాలతో సాగిన వేడుకలు ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన నాయకులు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు ఎన్టీఆర్ అనే మహనీయుడుని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరులేరు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆయన స్థాపించిన పార్టీ 44ఏళ్లుగా దిగ్విజయంగా సాగుతోంది అనేక సంక్షోభాలు, ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడి కోటి సభ్యత్వాల వరకు వెళ్లింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసమే పార్టీ పెట్టారు. ఎన్టీఆర్ పంథాను కొనసాగిస్తూ పార్టీని చెక్కు చెదరకుండా అధినేత చంద్రబాబు నిలిపారు. అదే పంథాలో 3వ తరం నేత నారా లోకేష్ కొనసాగుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్త్రీలకు రక్షణ లేదు, ఎటు చూసినా మానభంగాలు, హత్యలే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పరిస్థితిని మార్చి వేశారు. 24నెలల్లో 25లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షలు ఉద్యోగాలు తెచ్చారు. అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో యుద్ధ విమానాల పరిశ్రమను తీసుకొచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో మేమంతా ముందుకు నడుస్తాం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కరవు సీమకు కృష్ణజాలాలు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అని అన్నారు. జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, రాయలసీమ థర్మల్ ప్రాజెక్టు తీసుకొచ్చింది ఎన్టీఆరే 44ఏళ్లలో అనేక సంక్షోభాలను ఎదుర్కొంటూ సంక్షేమాన్ని అమలు చేస్తోంది టీడీపీ ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు ఆ తర్వాత నారా లోకేష్ అదే బాటలో పని చేస్తున్నారు. ఆయన ఏ క్షణాన పార్టీ పెట్టారో కానీ 23ఏళ్లు పార్టీ అధికారంలో ఉంది. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పని చేసే పార్టీ టీడీపీ శ్రీనివాస్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఆయన వలనే ఎంతో మందికి రాజకీయంగా పదవులు వచ్చాయి. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఉండాలన్న ఉద్దేశ్యంతో పని చేశారు. అదే అభివృద్ధి, సంక్షేమ బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేశారు. ఇప్పుడు ఈ మార్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పని చేస్తున్నారు. ఆ మహనీయుని కీర్తి ఎక్కడ తగ్గకుండా పని చేస్తాం పూల నాగరాజు తెలుగువారి ఖ్యాతి, విఖ్యాతి, ఆరాధ్య దైవం ఎన్టీఆర్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆయన మరణించి 3దశాబ్దాలైనా తెలుగు ప్రజలు ఆరాధిస్తున్నారు. 44ఏళ్ల పాటు పార్టీ దిగ్విజయంగా కొనసాగుతోందంటే అది ఆయన చలువే అనేక సంక్షోభాలు, ఆటు పోట్లు ఎదుర్కొన్నా చంద్రబాబు పార్టీని నిలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, బంధువుకు రాజా, సత్య రామ్, లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# రెవెన్యూ కార్యాలయంలో పాలన పతనం....!!! -సిబ్బంది లేరు... సేవలు లేవు....

## -ఖాళీ పోస్టులతో కుదేలైన రెవెన్యూ వ్యవస్థ -సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

## - తెరపైకి అర్బన్ -- రూరల్ మండలాల విభజన డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఒక సంతకం కోసం మూడు రోజులు... ఒక సర్వే కోసం మూడు నెలలు...ఇది ఏదో దూర ప్రాంత గ్రామ పరిస్థితి కాదు. జిల్లాలోనే అతిపెద్ద మండలంగా పేరున్న హిందూపురం తహసీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం నెలకొన్న వాస్తవ పరిస్థితి. ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందాల్సిన రెవెన్యూ శాఖలో తీవ్ర సిబ్బంది కొరత కారణంగా పాలన గాడి తప్పుతోంది. కార్యాలయంలో కీలక పోస్టులు ఖాళీగా ఉండటం, గ్రామాల్లో విఆర్వోలు లేకపోవడం, ఉన్న సిబ్బందిపైనే పనిభారం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ వందలాది మంది ప్రజలు కార్యాలయానికి వస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ధృవపత్రాలు, భూమి సర్వేలు, వారసత్వ నమోదు, పట్టాదార్ పాస్‌బుక్ సవరణలు, స్పందన ఫిర్యాదులు, ఇలా ప్రతి పని ఆలస్యమవుతుండటంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.




### ఖాళీ పోస్టులతో కుదేలైన కార్యాలయం

నియమాల ప్రకారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయంలో ఒక తహసీల్దార్, నలుగురు డిప్యూటీ తహసీల్దార్లు, ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లు, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, ఒక టైపిస్ట్, సర్వే పనుల కోసం ఒక చైన్‌మెన్ ఉండాలి. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. పరిపాలన విభాగాన్ని చూసే డిప్యూటీ తహసీల్దార్‌ను ఇటీవల మడకశిర మండలానికి ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ప్రభుత్వం నియమించింది. దీంతో హిందూపురం కార్యాలయంలో కీలక పరిపాలనా విభాగం అదనపు బాధ్యతలతో నడుస్తోంది. ఇక రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ పోస్టు చాలా కాలంగా ఖాళీగానే ఉంది. ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టుతో పాటు ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక టైపిస్ట్, చైన్‌మెన్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే ఉన్న సిబ్బందిపైనే మొత్తం బాధ్యతలు పడటంతో కార్యాలయంలో ఫైళ్ల పరిష్కారం పూర్తిగా నత్తనడకన సాగుతోంది.

### భూమి సమస్యలతో రైతుల పరుగులు

హిందూపురం మండలంలో భూమి సంబంధిత సమస్యలు అధికంగా ఉంటాయి. రైతులు పాస్‌బుక్ మార్పులు, అడంగల్, ఫసల్, భూ సర్వేలు, హద్దుల వివాదాలు, వారసత్వ నమోదు వంటి పనుల కోసం ప్రతిరోజూ కార్యాలయానికి వస్తుంటారు. అయితే సిబ్బంది కొరత కారణంగా చిన్న పని పూర్తవ్వడానికి కూడా వారాల సమయం పడుతోందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా సర్వే విభాగంలో చైన్‌మెన్ లేకపోవడం, రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉండటంతో భూ సర్వేలు పూర్తిగా ఆలస్యమవుతున్నాయి. భూమి వివాదాల పరిష్కారం ఆలస్యమవడంతో గ్రామాల్లో గొడవలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

### గ్రామాల్లో విఆర్వోలు లేక పరేషాన్

గ్రామస్థాయిలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. గోళాపురం, బాలంపల్లి, మణేసముద్రం, తుంగేపల్లి, నక్కలపల్లి, దేవరపల్లి వంటి రెవెన్యూ గ్రామాలకు ఇప్పటికీ గ్రామ రెవెన్యూ అధికారులు లేరు. దీంతో గ్రామ ప్రజలు చిన్నచిన్న ధృవపత్రాల కోసం కూడా మండల కేంద్రానికి రావాల్సి వస్తోంది. రైతులు వ్యవసాయ పనులు వదిలేసి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషించే విఆర్వోలు లేకపోవడం వల్ల గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా బలహీనపడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

జిల్లాలోనే అతిపెద్ద మండలం... అదే పాత వ్యవస్థ హిందూపురం మండలం జనాభా, విస్తీర్ణం, గ్రామాల సంఖ్య పరంగా శ్రీ సత్యసాయి జిల్లాలోనే అతిపెద్ద మండలంగా కొనసాగుతోంది. పట్టణ పరిధి వేగంగా విస్తరిస్తుండగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా సమస్యలు పెరుగుతున్నాయి. అయితే ఇంత పెద్ద మండలాన్ని ఇప్పటికీ ఒకే పరిపాలనా యూనిట్‌గా కొనసాగించడం వల్ల అధికారులపై అధిక భారం పడుతోంది. పట్టణ ప్రాంత సమస్యలు వేరు... గ్రామీణ ప్రాంత సమస్యలు వేరు... అయినప్పటికీ ఒకే కార్యాలయం ద్వారా మొత్తం మండలాన్ని నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందని రెవెన్యూ వర్గాలే చెబుతున్నాయి.

### విభజనతో పాలన సౌలభ్యం

జిల్లాలోనే అతిపెద్ద మండలంగా ఉన్న హిందూపురం మండలంలో ప్రస్తుతం 14 గ్రామ పంచాయతీలతో పాటు 52 వార్డులు కలిగిన సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘం ఉంది. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న పట్టణ పరిధి, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ శాఖ ఇప్పటికే పాలన సౌలభ్యం కోసం మండలాన్ని 14 రెవెన్యూ గ్రామాలుగా, పట్టణాన్ని 30 రెవెన్యూ వార్డులుగా విభజించి పరిపాలన నిర్వహిస్తోంది. అయితే పరిపాలనా విభజన ఉన్నప్పటికీ మొత్తం వ్యవస్థ ఒకే మండల కార్యాలయం ఆధ్వర్యంలో కొనసాగుతుండటంతో అధికారులపై తీవ్ర పనిభారం పడుతోంది. పట్టణ ప్రాంతంలో ధృవపత్రాలు, ఆస్తి, భూ వివాదాలు, మ్యూటేషన్లు, వాణిజ్య అనుమతుల వంటి సమస్యలు అధికంగా ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, సర్వేలు, పాస్‌బుక్‌లు, వారసత్వ నమోదు వంటి పనులు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ రెండు విభిన్న అవసరాలను ఒకే పరిపాలనా వ్యవస్థ ద్వారా నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం కార్యాలయంలోనే కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సేవలు మరింత ఆలస్యమవుతున్నాయి. ప్రస్తుతం కేవలం పరిపాలనా సౌలభ్యం కోసం మాత్రమే రెవెన్యూ గ్రామాలు, వార్డులుగా విభజించి నిర్వహిస్తున్నప్పటికీ అధికారికంగా హిందూపురం మండలాన్ని అర్బన్, రూరల్ మండలాలుగా విభజిస్తే పాలన మరింత వేగవంతం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. అర్బన్ మండలంగా పట్టణ ప్రాంతాన్ని, రూరల్ మండలంగా గ్రామీణ ప్రాంతాన్ని వేరు చేస్తే ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పడి ప్రజలకు సేవలు చేరువ అవుతాయని చెబుతున్నారు. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలు చిన్న పనుల కోసం మండల కేంద్రానికి పదేపదే రావాల్సిన అవసరం తగ్గుతుందని అభిప్రాయపడుతున్నారు. పెరుగుతున్న జనాభా, విస్తరించిన పరిపాలనా పరిధి, సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని హిందూపురం మండల విభజనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### అదనపు సిబ్బందే పరిష్కారం

ప్రస్తుత పరిస్థితుల్లో హిందూపురం మండలంలో పరిపాలన గాడిలో పడాలంటే కనీసం మరో ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లు, ముగ్గురు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, అదనపు కార్యాలయ సిబ్బంది, గ్రామాలకు విఆర్వోలు తక్షణమే నియమించాల్సిన అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయకపోతే భవిష్యత్తులో సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి

ప్రభుత్వ సేవలకు ప్రజలకు మొదటి అడుగు రెవెన్యూ శాఖే. అలాంటి కీలక శాఖలోనే సిబ్బంది కొరతతో పాలన దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో కీలక కేంద్రంగా ఉన్న హిందూపురం మండలంలో పరిపాలనను గాడిలో పెట్టాలంటే ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయడం, గ్రామాలకు విఆర్వోలను నియమించడం, అదనపు సిబ్బందిని కేటాయించడం, అర్బన్ -- రూరల్ విభజనపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాజకీయ దురంధరుడు ఎన్టీఆర్

## -పేదల హృదయంలో చెరగని ముద్ర

## -ఆశయ సాధనకు తెలుగు తమ్ముళ్ల ప్రతిజ్ఞ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాజకీయ పార్టీని స్థాపించిన అన్నది కాలంలోని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన రాజకీయ దురంధరుడు నందమూరి తారక రామారావు అంటూ టిడిపి నేతలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హిందూపురంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు.



తొలుత నాలుగు సింహాల ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించగా నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా గురునాథ్ సర్కిల్ లో వరకు వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ హై, ఎన్టీఆర్ ఆశయాలు సాధిద్దామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ,పేదల దేవుడు ఎన్టీఆర్ అన్నారు. భౌతికంగా ఆయన దూరమైన ఎప్పటికీ తెలుగు వాని గుండెల్లో చిరస్మరణీయుడని పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, ప్రాజెక్టుల నిర్మాణం, పింఛన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. తెలుగు ప్రజల కీర్తి ప్రతిష్టలను నలుదిశలా వ్యాపింప చేసిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

## -డి.ఎస్.పి., సిఐలకు ఫిర్యాదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ పంచ్ ప్రభాకర్ చర్యలు తీసుకోవాలని గురువారం ఆర్యవైశ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందూపురం డి.ఎస్.పి మహేష్ తో



పాటు టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం లకు పంచ్ ప్రభాకర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము మాట్లాడుతూ, సోషల్ మీడియా ద్వారా ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అసత్య ప్రచారం, పరువు నష్టం, సమాజ విద్వేష ప్రేరేపణ, దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. చినిపల్లి ప్రభాకర్ రెడ్డి అలియాస్ పంచ్ ప్రభాకర్ ప్రచారకర్త సోషల్ మీడియా వేదికలైన యూట్యూబ్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ ఇతర డిజిటల్ మాధ్యమాల ద్వారా ఆర్యవైశ్య కులం గురించి, కుల పెద్దల గురించి వైశ్య సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని అసత్య, దూషణాత్మక, అవమానకర, విద్వేషపూరిత ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పంచ్ ప్రభాకర్ అనేకమంది ఐడీలను వినియోగించి, కొంత మందితో కలిసి సమన్వయంతో తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తూ, చేయిస్తూ, కుల ప్రతిష్టతో పాటు కుల పెద్దల గౌరవం, మా వైశ్య సమాజ గౌరవాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రచారాల వల్ల సామాజిక ఉద్రిక్తతలు, శాంతిభంగ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. పంచ్ ప్రభాకర్ ఐపీ వివరాలు, డిజిటల్ కమ్యూనికేషన్ ఇతర సాంకేతిక ఆధారాలపై దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం ఇబ్రహీం ఖలీల్ ఉల్లా

## -ప్రత్యేక ప్రార్థనలో మౌలానా అబ్దుల్ మన్నన్

## -హిందూపురంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ముస్లీం సోదరులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో బక్రీద్ పండుగ ఒకటని, త్యాగానికి ప్రతీకగా నిలిచినది ఈ పండుగేనని మౌలానా అబ్దుల్ మన్నన్ బక్రీద్ పండుగను పురస్కరించుకుని తన ఉపన్యాసంలో పేర్కొన్నారు. గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని అహ్మద్ నగర్, బసవనపల్లి మద్రాసా, అన్వర్ ఉలూమ్, ఐలే హదీస్ ఈ వహదియాలో, మద్రాసా, దారుల్ ఉలూమ్ హుసేనియా, జామియా షంషల్ ఉలూమ్ పరిగి రోడ్, మద్రాసా ఈ నూరుల్ ఇస్లాం మోడల్ కాలనీ, పట్టణంలోని ఆర్.పి.జి.టి రోడ్డులో ఉన్న జామియా ఈద్గా, శాంతి నగర్ లో ఉన్న ఈద్గా బిలాల్, ముక్కడి పేటలో ఉన్న గౌసియా మసీదు, రహమత్ పూర్ ఈద్గా, నింకంపల్లి ఈద్గా, కోటలో ఉన్న అబ్దుల్లా ఈద్గా, మేళాపురం సున్ని ఈద్గా, కొట్నూరు ఈద్గా, మోడల్ కాలనీ ఈద్గా మైదానాలలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను ఆచరించారు. ఈ సందర్భంగా మౌలానాలు పండుగ విశిష్టత గురించి వివరించారు. భగవంతుని ప్రేమ ముందు ఏది సాటిలేదని, సాటి రాదని, సర్వజనులకు సందేశం ఇచ్చే పర్మదినమే ఈదుల్ హాజ( బక్రీద్). భగవంతుని ప్రేమ సంపాదించడానికి కన్న కుమారుడిని కూడా త్యాగం చేసి ఒక దివ్య సందేశాన్ని ప్రపంచానికి అందజేసిన ఘనత ఇబ్రహీం ఖలీల్ ఉల్లాకు దక్కుతుందన్నారు. హజరత్ ఇబ్రహీం మానవులు ఇచ్చే బలిదానాలు, రక్తమాంసాలు నా దగ్గరకు చేరవు, కేవలం భక్తిదానం మాత్రమే నేను గ్రహిస్తానని, భగవంతుడు ఇబ్రహీంకు సందేశం ఇచ్చాడన్నారు. అల్లా ఆదేశానుసారం ఇబ్రహీం దంపతులకు ఒక సంతానం కలుగుతుంది. ఇతనికి ఇస్మాయిల్ జబీవుల్లా అని నామకరణం చేస్తారు. లేకలేక కలిగిన సంతానం కావడంతో తన కుమారుడిని చాలా గారాభంగా చూసుకుంటారన్నారు. హజరత్ ఇస్మాయిలకు 10వ యేటా రాగానే తండ్రి ఇబ్రహీంకు ఒక కల వస్తుంది. దాన్ని పీడకలగా భావించిన ఇబ్రహీం పరిహారంగా ఒంటెలను దానం చేస్తాడన్నారు. అయితే వరుసగా రెండు మూడు రాత్రులు ఇదే విధంగా కలలు వస్తాయి. చివరకు తన కుమారుడైన ఇస్మాయిల్ జబీవుల్లాను బలి కోరుతున్నదని భావించిన ఇబ్రహీం తన కుమారున్ని సైతం బలి ఇవ్వడానికి సిద్ధపడడం వల్లే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిరూపంగా నిలిచిందని మౌలానాలు వివరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం అందరు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు.



### శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

బక్రీద్ పండుగను పురస్కరించుకుని మాజీ మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, టిడిపి నాయకులు అమర్నాథ్ తో పాటు ఇతర నాయకులు ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జామీయ మసీదు కమిటీ ముత్వల్లీ అస్లాం, కమిటీ వారితో పాటు వివిధ మసీదు ముతవల్లీలు అందరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శుక్రవారం 29 మే 2026

# ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం..!!

## - 103వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజాభూమి ప్రతినిధి,కడప : తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని, నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ 103వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1923 మే 28న మన రాష్ట్రంలోని కృష్ణా జిల్లా పామర్రు మండలం.. నిమ్మకూరు అనే చిన్న గ్రామంలో జన్మించి ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల గౌరవాన్ని పెంచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేసి కోట్లాది ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న మహానాయకుడని పేర్కొన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో "అన్నగారు"గా చిరస్థాయిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. పౌరాణిక పాత్రలకు జీవం పోసి తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పారని కొనియాడారు. సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఎన్టీఆర్, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజాభిమానంతో అధికారంలోకి రావడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం, పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వంటి నిర్ణయాలు సామాజిక మార్పుకు దోహదపడ్డాయని తెలిపారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఎన్టీఆర్ జీవితం క్రమశిక్షణ, పట్టుదల, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిందని, నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. డిఆర్వో మల్లికార్జునుడు మాట్లాడుతూ... ఎన్టీఆర్ గారు.. ఒక్క నటుడిగా మాత్రమే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. తెలుగు, తమిళం, హిందీ, గుజరాతీ భాషల్లో వందలాది చిత్రాల్లో నటించి, పౌరాణిక పాత్రలకు జీవం పోసిన మహానటుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు వంటి పాత్రల్లో ఆయన నటన తెలుగు ప్రజల హృదయాల్లో దైవస్వరూపంగా నిలిచిపోయిందన్నారు. సినీ రంగంలో అపార ప్రజాదరణ పొందిన తర్వాత ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఎన్టీఆర్, తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని చెప్పారు. ప్రజల మధ్యకే వెళ్లి "చైతన్య రథం" ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం నింపారని తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఘనత సాధించారని పేర్కొన్నారు. స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు అమూల్యమని, తెలుగు జాతికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన మహానుభావుడని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు, క్రమశిక్షణ, ప్రజాసేవకు ఆయన ప్రతీకగా నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో పేద ప్రజల సంక్షేమానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని జిల్లా కలెక్టర్ వివరించారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన దూరదృష్టి గల నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతానికి సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించారనిచెప్పారు. నేటి యువత ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొనిపట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం,సమాజ సేవ భావన అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలు,సంక్షేమ భావజాలం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, డీఏవో సుబ్రహ్మణ్యేశ్వర రావు,ఏపీఎంఐపి పీడి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎన్టీఆర్ అభిమానులు, విద్యార్థులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ ప్రార్థనలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

## - సిద్దవటంలో ప్రశాంతంగా ప్రత్యేక ప్రార్థనలు



ప్రజాభూమి, సిద్ధవటం:
మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని ఈద్గా మైదానంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంజి, స్థానిక పోలీసు సిబ్బంది జయదేవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అరటి రైతులు ప్రకృతి వైపరిత్యాలతో కుదేలవుతున్న పట్టించుకోని కూటమి ప్రభుత్వం

## -పంట దెబ్బతిన్నఅరటి రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి
## -రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
## -ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం
## -ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
అరటి రైతులు ప్రకృతి వైపరీత్యాలతో కుదేలవు తున్న కూటమి ప్రభుత్వానికి పట్టదా అని, గాలివానకు దెబ్బతిన్న అరటి రైతులకు ప్రభుత్వం వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రెండు సంవత్సరాలు అవుతున్నరాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరిగిందని, రాష్ట్రంలో అన్నదాతల గోడు పట్టించుకునే వారే కరువయ్యారని,ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ పక్క అరటి రైతులు ధరలు లేక ఇబ్బంది పడుతూ ఉంటే ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసిందని , రైతులను వెంటనే ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో పెట్రోల్ ధరలు పెరగడంతో వాహనదారులు రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిరు ద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తు న్నారన్నారు. 18సంవత్సరాల నిండిన ప్రతి మహిళ 1500 కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు.రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. అంతకు ముందుగా పులివెం దులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజే శారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరిం పజేసేందుకు కృషి చేస్తా అన్నారు.మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీదు పండుగ



ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీరామ హాల్ రోడ్, పార్నపల్లె రోడ్‌లో ఉన్న ఈద్గాలలో ముస్లింలు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలో నిర్వహించారు. బక్రీద్ పండుగను ఉద్దేశించి మసీద్ మతగురువు బక్రీద్ పవిత్రమైన పండుగని, మత సామరస్యాలకు ప్రతీక అని, త్యాగానికి నిదర్శనమని ఆయన తెలిపారు . త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని అల్లాహ్ దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖసంతోషాల తో మెలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా ఒకరినొకరు అలింగనము చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పేదలకు దాన ధర్మాలు చేశారు.



**ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ** : బక్రీద్ పండుగ పురస్కరించుకొని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఇంటికి వద్దకు వచ్చిన ముస్లిం సోదరులకు మిఠాయి తినిపిచ్చి అందరిని ఆప్యాయంగా పాలకరించారు.

# భాకరాపేట పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## –ఎన్టీఆర్ ప్రజానంక్షేమానికి విశేష సేవలు: కమాండెంట్ ఆనందరెడ్డి



ప్రజాభూమి, సిద్ధవటం: భాకరాపేటలోని 11వ పోలీస్ బెటాలియన్‌లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ కె. ఆనందరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చిరస్మరణీయ మహానేత అని, ప్రజాసంక్షేమానికి విశేష కృషి చేసిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి. రాజశేఖర్, అసిస్టెంట్ కమాండెంట్/డీఎస్పీ కె. వెంకటప్ప, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు వై.జి.ఆర్. ట్రస్ట్ మూడవ వార్షిక నగదు బహుమతి పంపిణీ

## ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ టాపర్లకు సత్కారం



ప్రజాభూమి,సింహాద్రిపురం
మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యమే వై.జి.ఆర్. ట్రస్ట్ ఆశయమని ఆ ట్రస్ట్ చైర్మన్, నంద్యాల పల్లె గ్రామానికి చెందిన ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున మూడవ వార్షిక నగదు బహుమతి పంపిణీ కార్య క్రమాన్ని సింహాద్రిపురం జడ్పీ హైస్కూల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో ని 8 ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థులను ఈ కార్యక్రమంలో సత్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం మొదటి స్థానం పొందిన విద్యార్థికి రూ. 4,000, రెండవ స్థానానికి రూ. 3,000, మూడవ స్థానానికి రూ. 2,000 నగదు బహుమతిగా అందజేసి వారిని ప్రోత్సహించడంజరుగుతుందన్నారు.విద్యాభిమానులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అందరినీ ఈ కార్యక్రమానికి హాజరై విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కృషిని గుర్తించి వారిని ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, అందుకే మా ట్రస్ట్ మూడు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నా రు.విద్యే వెలుగు ట్రస్ట్ సేవే మా సంకల్పం అని ఆయన తెలిపారు.

# మాచుపల్లి పొలాల్లో ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు

## - ప్రమాదపు అంచున రైతులు!



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని మాచుపల్లి గ్రామంలో సాగు భూముల్లో విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిపోయి, హైవోల్టేజ్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతుండటంతో స్థానిక రైతులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ఇటీవల కురిసిన గాలివాన బీభత్సానికి పొలాల్లోని విద్యుత్‌స్తంభాలు పూర్తిగా వంగిపోయాయని, కరెంటు తీగలు పంట చేలకు అతి సమీపంలో వేలాడుతు న్నాయని గురువారం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదకర పరిస్థితిపై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు సమాచారం అందించినా, వారు కనీసం వచ్చి పరిశీలించలేదని రైతులు మల్లు రమణారెడ్డి, మునిస్వామి నాయుడు, వినోద్ యాదవ్, నరసింహనాయుడు, శేఖర్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాల్లో పనులు చేసుకోవడానికి వెళ్లాలన్నా, పశువులను మేపడానికైనా తీవ్ర భయాందోళనలకు గురికావాల్సి వస్తోందని మండిపడ్డారు. అధికారులు నిర్లక్ష్యం వీడి, ఏదైనా ప్రాణనష్టం జరగకముందే తక్షణమే స్పందించి ఒరిగిపోయిన స్తంభాలను నిటారుగా నిలబెట్టి, వైర్లను సరిచేయాలని వారు డిమాండ్ చేశారు. పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయిన విషయమై 'ఏఈ' జయచంద్రను వివరణ కోరగా.. మాచుపల్లి గ్రామంలో నెలకొన్న సమస్య తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఉదంతాన్ని క్షేత్రస్థాయి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే అక్కడ ప్రత్యేక మరమ్మతులు చేపట్టి విద్యుత్ స్తంభాల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ ఆశయాలతో రాష్ట్రాభివృద్ధి.. చమ్మర్తి జగన్మోహన్ రాజు

## - సిద్దవటంలో ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం గ్రామ శివారులోని ఉషా గార్డెన్ ఫంక్షన్ హాలులో గురువారం ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను మహానాడు రెండో రోజు సందర్భంగా టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై దౌర్జన్యాలు జరిగినప్పటికీ భయపడకుండా పార్టీని బలోపేతం చేశారని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలపై ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. మహానాడు విజయవంతానికి సహకరించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల, రాష్ట్ర నాయకులు, మహిళలు, యువత, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కలిసికట్టుగా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలి

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసే చైతన్య వేదిక మహానాడు



ప్రజాభూమి,పులివెందుల
తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండు రోజుల పసుపు పండుగ హైబ్రిడ్ మహానాడు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్న తరుణంలో గురువారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు డిజిటల్ ప్రత్యక్ష ప్రసారాన్ని పార్టీ ముఖ్య నాయకు లు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. పార్టీ అధినేత ప్రసంగం, మహానాడు తీర్మానాలను డిజిటల్ స్క్రీన్‌ల ద్వారా ఆసక్తిగా వీక్షించిన పసుపు శ్రేణులు నూతన ఉత్సాహాన్ని కనబరిచారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ మహానాడు అనేది కేవలం పార్టీ పండుగ మాత్రమే కాకుండా, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే చైతన్య వేదిక అని పేర్కొన్నారు. కష్టపడి ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకటరా మిరెడ్డి, మహబూబ్ బాషా, అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు జాతి ఆత్మగౌరవ గౌరవానికి ప్రతీక మహానాడు

## -ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు
## -నివాళులర్పించిన టిడిపి నాయకులు



ప్రజాభూమి,పులివెందుల
తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రత్యేక మహానాడు అని,స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పట్టణం లోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకు లు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి, అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు కలిసి నందమూరి తారక రామారావు చిత్రప టానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని వారన్నారు. రాజకీయాల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం– ప్రజలే దేవుళ్లు అనే గొప్ప సిద్ధాంతంతో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించి ప్రజలకు అండగా నిలిచారని వారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భా వం నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంస్క రణలు తీసుకువచ్చిన ఎన్టీఆర్, రెండు రూపాయల కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు, పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయార ని తెలిపారు. రాజకీయాల్లో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన మహానుభావుడిగా ఎన్టీఆర్ చిరస్మరణీయుడని వారన్నారు. తెలుగు ప్రజల గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఒక నటుడిగా కోట్లాది అభిమానులను సంపాదించడమే కాకుండా, రాజకీయ నాయకుడిగా పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలని వారు అన్నారు.



# శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

## ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినా ధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతా భిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామా వళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారా లతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహిం చడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగు తోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం.




ప్రజా భూమి ప్రతినిధి తడ.
తిరుపతి జిల్లా తడ మండలం మాంబాట్టులోని అపాచీ షూ కంపెనీ లో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సుకు నాయుడుపేట డీఎస్పీ, సూళ్లూరుపేట సీఐ, మరియు తడ ఎస్ఐ పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 29 మే 2026


## మురుగునీటి కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకండి

### -కమిషనర్ (ఎఫ్ఏ.సి.) శారదా దేవి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



ముటుగునీటి కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకుండా శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి ప్రజలకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా గురువారం ఉదయం చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ, ఎన్.జి.ఓ.కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయాలని,




పాడై పోయిన రోడ్లను బాగు చేయాలని కోరారు. ముటుగునీటి కాలువల్లో చెత్తచెదారం వేయడం వలన చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని తెలిపారు. అలాగే ఎక్కడ పడితే అక్కడ చెత్త కవర్లలో కట్టి పడేస్తున్నారని తెలిపారు. దీని వలన నగరంలో అపరిశుభ్రత ఎక్కువవుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనం వచ్చినప్పుడు ఇవ్వాలని కమిషనర్ కోరారు. ఇలా చేయడం వలన నగరం శుభ్రంగా ఉండడమే కాకుండా రోగాలు వచ్చే అవకాశం తగ్గుతుందని తెలిపారు. చెత్తను వేరు చేసి మునిసిపల్ సిబ్బందికి ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలో పాడై పోయిన అంతర్గత రోడ్లను మరమ్మత్తులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డీ.ఈ.లు రమణ, శిల్ప, శానిటేషన్ సూపర్వైజర్ చెంచయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీ రామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఘన నివాళి

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట



మహానటుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతి సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ మన్నారు పోలూరు నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఎన్టీ రామారావు పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, పార్టీ చేపట్టి నెలలలోని అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఎన్టీ రామారావు తర్వాత తెలుగుదేశం పార్టీ కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. పై కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, సుధాకర్ రెడ్డి, పిట్ల సుబ్రహ్మణ్యం, ఏజీ కిషోర్, మోదుగుల కృష్ణయ్య, పామూరు మునిస్వామి, నాప శ్రీనివాసులు, పిచ్చుక శ్రీనివాసులు, బండ్ల యుగంధర్, శేఖర్, శివాలయం బోర్డు మెంబర్ పల్లమాల సుమతి పాల్గొన్నారు.

## కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రెండవ రోజు మహానాడు 2026 - వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



సత్యవేడు నియోజకవర్గంలో మహానా డు-2026 రెండవ రోజు కార్యక్ర మాలు ఉత్సాహభరిత వాతావరణం లో వైభవంగా నిర్వహించబడ్డాయి. సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి. ఆదేశాల మేరకు, మండల టీడీపీ అధ్యక్షులు పరుచూరి శివకుమార్. ఆధ్వర్యంలో, క్లస్టర్ ఇంచార్జి బాబు యాదవ్ నాయకత్వంలో కార్యక్ర మాలు విజయవంతంగా కొనసాగా యి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. "జోహార్ ఎన్టీఆర్" నినాదాలతో కార్యకర్తలు ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, అన్న ఎన్టీఆర్ ఆశయాలు, నారా చంద్రబాబు నాయుడు. విజన్, యువనేత నారా లోకేష్.నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సత్యవేడు మహానాడు సంబరాలు మరింత జోష్‌తో కొనసాగుతున్నాయి.

## చిత్తూరు జిల్లా ఆపరేషన్స్ నాన్ కేడర్ ఎస్పీ గా పదవీ భాధ్యతలు చేపట్టిన ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు.

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే రాష్ట్రం నందు అడిషనల్ ఎస్పీలు విధులు నిర్వహిస్తున్న వారికి నాన్ కేడర్ ఎస్పీ గా పదోన్నతి ఇస్తూ ఉత్తర్వులు జారి చేయడం జరిగింది. ఈ పదోన్నతిలో బాగంగా నాన్ కేడర్ ఎస్పీ గా పదోన్నతి పొందిన అడిషనల్ ఎస్పీ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయములో ఆపరేషన్స్ ఎస్పీ గా పదవీ భాధ్యతలు స్వీకరించారు.ఆపరేషన్స్ నాన్ కేడర్ ఎస్పీ గా బాద్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ క్యాంపు కార్యాలయము నందు జిల్లా ఎస్పీ తుషార్ డూడిని మర్యాధపుర్వకంగా కలిశారు.

## ఎన్టీఆర్ ఆశయాలతో టీడీపీ మరింత బలోపేతం కావాలి - ఎమ్మెల్యే పులివర్తి నాని

### వేమూరు గ్రామంలో అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు పంచాయతీ పరిధిలోని వేమూరు గ్రామంలో తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విగ్రహాన్ని ఆవిష్కరించి ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత ఎన్టీఆర్ ఆశయాలు ప్రతి కార్యకర్తకు ఆదర్శమని అన్నారు. పేదల సంక్షేమం, స్వాభిమానం, తెలుగు జాతి గౌరవం కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ ఇంచార్జ్ మధు శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా సాగిందని ఎమ్మెల్యే అభినందించారు. ప్రత్యేకంగా ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నరేడ్ల శంభు శేఖర్‌ను ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా యువతలో పార్టీ సిద్ధాంతాలపై మరింత చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కొనసాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గొట్టి శేషాద్రి, ఏ మధు, సి మధు శేఖర్ పార్టీ నాయకులు, డి ఎస్ నాయుడు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ జీవితం క్రమశిక్షణకు ప్రతీక.. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి

### - ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవికుమార్

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానటుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవికుమార్ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఎన్టీఆర్ జీవితం క్రమశిక్షణ, సమయపాలన, ప్రజల పట్ల ప్రేమకు ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొన్నా రవికుమార్ మాట్లాడుతూ.. "ఎన్టీఆర్ అంటే కేవలం ఒక నటుడు కాదు, ఆయన ఒక వ్యవస్థ. తెల్లవారుజామున 3 గంటలకే నిద్రలేచి వ్యాయామం, ధ్యానం, పూజలతో రోజు ప్రారంభించి సినిమా షూటింగ్‌లకు సమయానికి హాజరవడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. నేటి





తరానికి అలాంటి క్రమశిక్షణ ఎంతో అవసరం. మద్రాసులోని త్యాగరాయనగర్ బజుల్లా రోడ్డులో ఉన్న లక్ష్మీ నిలయం ప్రతి ఉదయం అభిమానులతో కళకళలాడేది. తిరుపతి నుంచి ప్రత్యేక బస్సుల్లో వచ్చే అభిమానులను స్వయంగా కలుసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకునే మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్‌ది. సినిమా షూటింగ్‌లలో కూడా ఆయన సమయపాలనకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. సరిగ్గా ఉదయం 8 గంటలకు తొలి షాట్ ప్రారంభమయ్యేది. దర్శకుడు చిన్నవాడా, పెద్దవాడా అనే తేడా లేకుండా అందరికీ గౌరవం ఇచ్చే గొప్ప సంస్కారం ఆయనది. తన అభిప్రాయాన్ని కూడా ఎంతో వినయంగా చెప్పేవారు. పకోడీలు, మిరపకాయ బజ్జీలు, తాపేశ్వరం కాజాలు వంటి సాధారణ ఆహారాలను ఇష్టపడుతూ ఎంతో సరళమైన జీవితం గడిపిన ఎన్టీఆర్ ప్రజల మనసుల్లో దేవుడిలా స్థానం సంపాదించుకున్నారు. సమాజ సేవ, ప్రజల పట్ల నిబద్ధత, కష్టపడే తత్వం, క్రమశిక్షణ వంటి విలువలను యువత ఎన్టీఆర్ జీవితం నుంచి నేర్చుకోవాలి" అని ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవికుమార్ పిలుపునిచ్చారు.

## మహానాడు వేడుకలతో పసుపుమయమైన బి.ఎన్.కండ్రిగ మండలం

### తొలి రోజు వర్చువల్ మహానాడు ఘనంగా రెండో రోజు సేవా కార్యక్రమాలతో సందడి మండల అధ్యక్షుడు వై చెంచు రామానాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి ముని చంద్ర నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, సత్యవేడు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సూచనలతో బి.ఎన్.కండ్రిగ మండలంలో నిర్వహించిన మహానాడు వేడుకలు రెండు రోజుల పాటు పండుగ వాతావరణంలో అట్టహాసంగా సాగాయి మండలం మొత్తం పసుపు జెండాలతో కళకళలాడుతూ తెలుగు తమ్ముళ్ల సందడితో నిండిపోయింది.




**మహానాడు తొలి రోజు సందర్భంగా ప్రజ్వల జ్యోతి కార్యక్రమం**

పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించగా కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ సిద్ధాంతాలు అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు మాట్లాడారు తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా అనే నినాదాలతో మండలం మారుమోగింది. రెండో రోజు నిర్వహించిన పసుపు పండగ కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా జరిగింది. అన్న ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా సాధికారతకు తెలుగు దేశం పార్టీ చేసిన సేవలను గుర్తుచేస్తూ మహిళా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. వారికి పసుపు-కుంకుమతో పాటు చీరలు పంపిణీ చేశారు. అలాగే మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రజలకు భోజనాలు అందజేశారు. రెండు రోజుల పాటు జరిగిన మహానాడు వేడుకల్లో కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాలలో బి.ఎన్.కండ్రిగ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వై. చెంచు రామానాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముని చంద్ర నాయుడు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ యాదవ్, ఎం. సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, కార్తీక్ నాయుడు, రవి నాయుడు మహిళా అధ్యక్షురాలు ఉషారాణి తదితర నాయకులు పాల్గొన్నారు. జై తెలుగుదేశం జై చంద్రబాబు జై లోకేష్ బాబు జోహార్ అన్న ఎన్టీఆర్ నినాదాలతో మహానాడు వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి.

## నెలవాయి ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం

### నూతన బోర్‌వెల్, అదనపు పైప్‌లైన్‌తో నీటి సమస్య నివారణకు కూటమి ప్రభుత్వం చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని నెలవాయి పంచాయతీలో తీవ్రమైన తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఊరట కలిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామంలో నీటి కొరత కారణంగా మహిళలు రోజూ దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొనగా, ప్రజల సమస్యలను గుర్తించిన అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించారు. గ్రామ ప్రజలకు శాశ్వతంగా తాగునీరు అందించేందుకు నూతన బోర్‌వెల్ త్రవ్వకాలు చేపట్టడంతో పాటు, మిట్ట ప్రాంతంలో ఉన్న సుమారు నలభై ఇళ్లకు అదనపు పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత ప్రతి ఇంటికి సరిపడా తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ మహిళలు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పుడు ప్రభుత్వం స్పందించి బోర్‌వెల్ మరియు పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని నాయకులు తెలిపారు.

## దువ్వూరు మునిశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాకాని పూజితమ్మ

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.



వైఎస్సార్సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దివంగత దువ్వూరు ముని శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్సార్సీపీ నేత కాకాని పూజిత పరామర్శించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో కలిసి ముని శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మునిశేఖర్ రెడ్డి అకాలమరణం పార్టీకి, కార్యకర్తలకు తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మునిశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.

## పేదల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నత ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు తొలి అడుగు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ అనిల్ రెడ్డి.

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నేముత్తేరి గ్రామంలో పేదల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నత ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపనకు మన్నేముత్తేరి గ్రామంలోని అంబేద్కర్ వారసుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. భూమి పూజ కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సూళ్లూరుపేట మండలంలోని అంబేద్కర్ వారసులు పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం త్వరతిగతిన పూర్తి అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. మన్నేముత్తేరి పంచాయతీలోని అంబేద్కర్ వారసులందరూ కలిసికట్టుగా పనిచేసే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు సహకరించాలని నెల్లిపూడి చెంగయ్య తెలియజేశారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట లోని దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలతో మహిళా శక్తి ఐక్యత చాటిన వర్చువల్ మహానాడు

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి పార్లమెంట్ క్లస్టర్--11 పరిధిలో పుష్పావతి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వర్చువల్ మహానాడు' రెండవ రోజు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ మహానాడు వేదికగా మహిళా నాయకులు, కార్యకర్తలు ఐక్యతను చాటుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకుని క్లస్టర్ మహిళలతో



కలిసి ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పుష్పావతి మరియు క్లస్టర్--11 మహిళా నాయకురాళ్లతో కలిసి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ ఆశయాలు, తెలుగుదేశం పార్టీ బలోపేతం, మహిళల పాత్రపై నాయకులు మాట్లాడారు. ఈ వర్చువల్ మహానాడు మరియు జయంతి వేడుకల్లో క్లస్టర్--11 పరిధిలోని మహిళా నాయకురాళ్లు, స్థానిక టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధ్వజారోహణ మహోత్సవంతో ఆధ్యాత్మిక వైభవంలో నారాయణవనం బ్రహ్మోత్సవాలు ప్రారంభం





ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.30 నుండి 9 గంటల మధ్య శుభ మిధున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద విశేష పూజలు, భేరితాడనం, ధ్వజపటం, ఆస్థానం వంటి కైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, వివిధ పండ్లరసాలతో అభిషేకాలు నిర్వహించి విశేషారాధనలు చేపట్టారు. సాయంత్రం ఊంజల్‌సేవ భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తగా, రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు పెద్దశేష వాహనసేవ వైభవంగా జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 29న చిన్నశేష వాహనం, హంస వాహనం, మే 30న సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం, మే 31న కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, జూన్ 1న మోహినీ అవతారం, గరుడ వాహనం, జూన్ 2న హనుమంత వాహనం, గజ వాహనం, జూన్ 3న సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, జూన్ 4న రథోత్సవం, అశ్వవాహనం, శ్రీ స్వామివారి కల్యాణోత్సవం, జూన్ 5న చక్రస్నానం, ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. జూన్ 4వ తేదీ రాత్రి 8.30 గంటలకు నిర్వహించే శ్రీ స్వామివారి కల్యాణోత్సవానికి టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, ప్రసాదాల పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండ్ కె. శ్రీనివాసులు రెడ్డి, డీఈ భాస్కర్, అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ - ఎం తిరుమలరెడ్డి

## యుగ పురుషుడు ఎన్టీఆర్ కు ఘన నివాళులు- ఆర్సీపురంలో టిడిపి మహానాడు వేడుకలు విజయవంతం







ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ, మహామనిషి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి కొనియాడారు. గురువారం ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా రావిళ్ళవారిపల్లెలో ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, మండలంలోని మిట్టూరు కమ్యూనిటీ హాల్ లో రెండవ రోజు నిర్వహిస్తున్న మహానాడు ప్రాంగణంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రుల ఆత్మ గౌరవ నినాదంతో డిల్లీ సింహాసనాన్ని గడగడ లాడించి, తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం సాధించి, తెలుగువాడి పౌరుషాన్ని విశ్వ విఖ్యాతం చేసిన రాజకీయ దురంధరుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్ర మహిళ కార్యనిర్వహక కార్యదర్శి లతా సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అప్పటి దుర్భర పరిస్థితుల్లో ప్రజల కనీస అవసరాలైన కూడు,(ఉచిత రేషన్)గూడు(పక్కా ఇల్లు), గుడ్డ (జనతా వస్త్రాలు)వంటి పేద ప్రజల కనీస అవసరాలను సమకూర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు మాట్లాడుతూ బీసీ లకు రాజ్యాధికారం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు, పటేల్ పట్వారీ వ్యవస్త రద్దు, మహిళలకు విద్యా, రాజకీయాల్లో అవకాశాలు వంటి ఎన్నో రాజకీయ సంస్కరణలు చేపట్టారన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ సభ్యులంతా, క్రమ శిక్షణ కలిగిన సైనికులుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపిలోని 50 మంది సీనియర్ సిటిజెన్లను శాలువలతో ఘనంగా సన్మానించారు. సాయంత్రం నాలుగు గంటలకు టిడిపి కార్యకర్తల ఆనందోత్సవాల నడుమ మహానాడు కార్యక్రమం విజయవంతంగా ముగింపు పలికారు. మహానాడు విజయవంతానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి నాయుడు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చేకూరు జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీలు డి బిందు మాధవి, టి కేశవుల నాయుడు, యువత అధ్యక్షుడు చేకూరు వెంకటప్రసాద్, టిడిపి మాజీ అధ్యక్షులు ఈ ఉమాపతి నాయుడు, కే నరసింహారెడ్డి, నీలకంఠ చౌదరి, కోరా హరి ప్రసాద్, పసుపులేటి విజయ్ కుమార్ రెడ్డి, బాదురు కోటేశ్వర్ రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, టి మురళీమోహన్, రెడ్డప్ప నాయుడు, పి సురేష్ నాయుడు , ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ధనంజయ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రెండోరోజు మహానాడు ను ప్రారంభించిన గూడూరు ఎమ్మెల్యే





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో రెండో రోజు మహానాడు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అబ్జర్వర్ లక్ష్మీ ప్రసన్న జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు విజయవాడలో జరుగుతున్న మహానాడు ను వర్చువల్ గా ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలు వీక్షించారు.ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రజల ఆదరాభిమానాలతో ముఖ్యమంత్రిగా అన్న నందమూరి తారకరామారావు గెలుపొందారని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని ఐదో వార్డు మరియు విజ్ఞేశ్వరపురంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మహానాడు అబ్జర్వర్ లక్ష్మీ ప్రసన్న పూలమాలవేసి నివాళులర్పించారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు కేకును కట్ చేసి అందరికీ అందించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదలత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మహిళలను ఆర్థిక సామాజిక రాజకీయ పరంగా ముందుకు తీసుకువచ్చారని గుర్తు చేశారు ఆ మహనీయుడి జయంతి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని నిన్నరాష్ట్రవ్యాప్తంగా జరిగిన మహానాడు లో వర్చువల్ గా లక్షలాది మంది నాయకులు కార్యకర్తలు వీక్షించారని తెలిపారు ఈ కార్యక్రమంలో వాటం బెడు శివకుమార్, హరికుమార్ ,ప్రణీత్ యాదవ్, ఓం ,రవీందర్ రెడ్డి ,సన్నీ ,తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి

## నారా లోకేష్ నాయకత్వాన్ని కొనియాడిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని 5వ వార్డు నమాజ్ కట్ట, ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, నియోజకవర్గ అబ్జర్వర్ లక్ష్మి ప్రసన్న పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదానం, కేక్ కటింగ్ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.









**మూడుసార్లు ముఖ్యమంత్రి అయిన మహానీయుడు**

ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించిన అనంతరం పి.వి.ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు వర్చువల్ సమావేశంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. మూడు సార్లు ముఖ్యమంత్రి అయి ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన ఒక దేవుడని, మంచి మనిషి అని ఎమ్మెల్యే కొనియాడారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో రానున్న రోజుల్లో ఈ రాష్ట్రానికి నారా లోకేష్ నాయకుడు అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**లోకేష్ నిర్ణయాలపై ప్రశంసలు:**

వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు ఇస్తామని చెప్పినందుకు, ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగుల కోసం 15,000 టీచర్ పోస్టుల భర్తీతో పాటు విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చినందుకు నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన నిర్ణయాలను కొనియాడారు.

**వర్చువల్ మహానాడులో సరికొత్త రికార్డు**

మహానాడు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందన లభించిందని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్లలో నిన్న ఒక్కరోజే 7 లక్షల 50 వేల మంది వర్చువల్ గా వీక్షించడం ఒక రికార్డని చెప్పారు. అలాగే పార్టీకి రూ. 11 కోట్ల 51 లక్షల విరాళాలు వచ్చాయని తెలిపారు. చివరగా, గూడూరులో త్వరలోనే టిడిపి కార్యాలయ భవన నిర్మాణానికి, అలాగే ప్రత్యేకంగా ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నట్లు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. అదే విధంగా చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మినీ మహానాడు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం నాకు పూజలు చేస్తారా నిరుత్సాహంగా ఎదురుచూపు

## విగ్రహం చుట్టూ అడ్డగోలుగా వాహనాలు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఫ్యాక్టరీ సిబ్బంది



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలంలోని కోకో కోల ఫ్యాక్టరీ పక్కన అక్కడ ఉన్నటువంటి శ్రీఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మూడో తేదీ మూడో నెల 2003 సంవత్సరంలో అప్పుడు ఉన్నటువంటి విగ్రహం నిర్మాణదాత ఎస్ వి ఎస్ నాయుడు చేతుల మీదగా విగ్రహ ప్రతిష్ట జరిగింది. హైవే సిక్స్ లైన్ ఏర్పాటు వలన విగ్రహం తీసి రోడ్డు పక్కన ఫ్యాక్టరీ ఆనుకొని ఏర్పాటు చేశారు కానీ అక్కడ దుమ్ముదులు నిండు పోతూ ఎటువంటి పూజలు లేకుండా దీన పరిస్థితిలో ఉంటున్న విగ్రహం చూసి ప్రజల ఏమిటి ఇది అంటున్నారు. నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం కానీ ఇప్పుడు ఎటువంటి పూజలు లేకుండా దీన స్థితిలో ఉంటుంది . ఫ్యాక్టరీ యాజమాన్యం నాయకులు అధికారులు పట్టించుకోక మొన్న జరిగినటువంటి శ్రీఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు రంగ వైభవంగా ఎక్కడ చూసిన కోలాహలంగా జరిగినాయి. కాని ఇక్కడ మాత్రం శ్రీఆంజనేయస్వామి విగ్రహం ని పట్టించకపోగా ఎటువంటి పూజలు జరగలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇంకనైనా అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యం పట్టించుకోని విగ్రహం నికి మాల వేయడానికి నిచ్చిన ఏర్పాటు చేయాలని. అలాగే పూజలు కూడా జరిగేలా చేయాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.

# హనుమంత వాహనంపై అభయప్రదానంగా విహరించిన గోవిందరాజస్వామి







ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన గురువారం ఉదయం 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు హనుమంత వాహనంపై దివ్యమంగళ స్వరూపంతో భక్తులకు దర్శనమిచ్చి అభయప్రదానం చేశారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకుని పరవశించారు. త్రేతాయుగంలో శ్రీరాముడికి పరమభక్తుడిగా వెలుగొందిన హనుమంతుడు భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా నిలిచాడు. బుద్ధి, బలం, ధైర్యం, ఆరోగ్యం, నిర్భయత్వం, వాక్పటిమ హనుమత్స్మరణతో సిద్ధిస్తాయని పురాణాలు వివరిస్తున్నాయి. అందుకే స్వామివారు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు శరణాగతి మహిమను చాటిచెప్పారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు వసంతోత్సవం ఘనంగా జరగనుంది. అనంతరం స్వామివారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, విజివో గిరిధర్, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎవ్వో శ్రీనివాసరావు, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీర్చిన యన్టీఆర్!

## -వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి,టిడిపి



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

కోట్లాది మంది తెలుగువారి గుండెల్లో అన్నగా, ఆరాధ్య దైవంగా కొలువై, అన్నార్తుల ఆకలి తీర్చిన గొప్ప మానవతావాది అన్న యన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ కొనియాడారు. తెలుగునాట తిరుగులేని ప్రజానాయకుడు, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా నిలిచిన మహా శక్తి అన్న ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణం,బేరివారి మండపం వద్ద యన్టీఆర్ చిత్రపటాన్ని ఉంచి, ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ చరిత్ర లోనే ప్రప్రథమంగా మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని, దేశంలోనే తొలిసారిగా మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానేత అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమ పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చి ప్రతీ పేదవాడికి కూడు,గుడ్డ,గూడు అందించిన సంస్కరణల రూపశిల్పి, రాజకీయాలకు ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా మార్చిన దార్శనికుడు స్వర్గీయ యన్టీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి,గెడిపూడి విజయకుమార్,డా.యం. ఉమేష్ రావు, వజ్రం కిషోర్, కాసరం రమేష్,నాగమల్లి దుర్గాప్రసాద్,వినయ్,కె.వి.ప్రతాప్,కోట చంద్రశేఖర్,పూల శేఖర్,రెడ్డి,రాకేష్, కృష్ణమూర్తి,రమేష్,సులేమాన్,శివ, శంకరయ్య,కిరణ్,గోపీ తదితరులు పాల్గొన్నారు.

# నిప్పు, విజయన్ తో చెలగాటమొద్దు - సీపీఎం




ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

నిప్పుతో...విజయన్ తో చెలగాటమాడొద్దని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి కేంద్రానికి హెచ్చరిక చేశారు. తమ జేబు సంస్థ ఈడీతో ప్రతి పక్షాలను అణగదొక్కాలని చూస్తే తగిన పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కేరళం మాజీ సీఎం, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రతిపక్ష నేత పినరయి విజయన్ పై కేంద్రం ఈడీ దాడులు చేయించడంపై గురువారం సీపీఎం శ్రేణులు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపాయి. రాజకీయాల్లో అవినీతి మచ్చలేని నాయకుడు విజయన్ అని మణి కొనియాడారు. ఆయన్ను, సీపీఎంను కేరళంలో దోషులుగా చిత్రీకరించాలనే దురుద్దేశంతో మోడీ ప్రభుత్వం ఈడీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సహకరిస్తోందని మండిపడ్డారు. ఆ రెండూ ఒకే తానులో ముక్కలేనని గుర్తు చేశారు. వాషింగ్ మెషీన్ పాలసీ కమ్యూనిస్టులకు వర్తించవని, బీజేపీ పాపాలను అదే మెషీన్ లో వేసి కడిగేస్తారని స్పష్టం చేశారు. పెనగడం గురవయ్య, గురునాధం, రాజా, ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా టీషర్ట్స్ ఆవిష్కరణ..

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఎమ్మెల్యే స్నేహితుల ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుంచి ఎమ్మెల్యే కప్ - 2026 ప్రారంభమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే స్నేహితులు మాట్లాడుతూ మస్తాన్ సహకారంతో జూనియర్ క్రికెట్ ప్లేయర్స్ అందరికీ టీషర్ట్స్ బహుకరించడం జరిగిందని వాటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గారు స్టేడియంలో చేసిన అభివృద్ధికి కృతజ్ఞతగా వారి పేరుతో అన్ని రంగాల క్రీడాకారులకు ఆటల పోటీలు నిర్వహించాలని అనుకోవటం జరిగిందని 29వ తేదీ హాకీ టోర్నమెంట్, 30, 31తేదీలలో వాలీబాల్ మరియు క్రికెటర్ టీమ్స్ పోటీ పడతాయని అదే విధంగా ఒకటో తారీకు రెండో తారీఖున సీనియర్ క్రికెటర్లకు పోటీలు ఉంటాయని రెండో తేదీ సాయంత్రం ఎమ్మెల్యే ద్వారా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే స్నేహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, మస్తాన్, రజనీకాంత్, రవికుమార్, సుమన్ రెడ్డి, లవకుమార్, నారాయణ, విజయ్ కుమార్, సిఐ శేఖర్ బాబు ఎస్సైలు పాల్గొన్నారు.



# సూళ్లూరుపేట రైల్వే గేటు వద్ద నిత్యం నరకం

## అండర్ బ్రిడ్జ్ పనుల జాప్యంతో ప్రయాణికులు ఆగ్రహం -రైల్వే అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట శాపం

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

సూళ్లూరుపేట పట్టణంలో రైల్వే శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. పట్టణంలోని ప్రధాన రైల్వే గేటు వద్ద నిర్మించాల్సిన అండర్ బ్రిడ్జ్ పనులు సంవత్సరాలుగా నిలిచిపోవడంతో వేలాది మంది ప్రయాణికులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. సంవత్సరంలో భారీ అంచనాలతో ప్రారంభించిన రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ఇప్పటివరకు పూర్తి కాకపోవడం ప్రజల్లో తీవ్ర



అసహనానికి కారణమవుతుంది. పనులు మొదలుపెట్టి మధ్యలోనే నిలిపివేయడంతో రైల్వే గేటు వద్ద ప్రతిరోజూ భారీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. రైల్వే గేటు మూసివేసిన ప్రతిసారి రెండు వైపులా వందలాది వాహనాలు నిలిచిపోతుండటంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు గంటలపాటు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అత్యవసర సేవల వాహనాలు సైతం ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం ఆందోళన కలిగిస్తోంది.




అండర్ బ్రిడ్జ్ నిర్మాణం త్వరగా పూర్తవుతుందని అప్పట్లో అధికారులు హామీలు ఇచ్చినా, సంవత్సరాలు గడుస్తున్నా పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పటికీ పనులు ఎందుకు నిలిచిపోయాయో అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపార సంఘాలు, సామాజిక సంస్థలు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సమస్యలను వెంటనే పరిష్కరించి అండర్ బ్రిడ్జ్ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కేంద్రం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి -సి.పి.యం.నాయకులు డిమాండ్




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

కేరళ మాజీ ముఖ్యమంత్రి సి.పి.ఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్.పినరయి విజయన్‌పై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జరిగిన ఈడి దాడులు నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం గూడూరు పట్టణంలోనే పాత బస్టాండ్ ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సి.పి.ఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడులు చేయించడం రాజకీయ కక్ష సాధింపులో భాగమని దీన్ని సి.పి.ఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలు పోరాటాలకు ఎప్పుడు ప్రజలకు అండగా నిలుస్తుందని వారు హెచ్చరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా ఈడి ద్వారా పినరయి విజయనివా సాలపై దాడి చేయడానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నుండి తొలగిన వెంటనే నివాసాలపై ఈడి దాడులు చేయడం చాలా దారుణమని, ప్రతిపక్ష నాయకుల పై దాడి చేయడం రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేయడమేనని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ కక్ష రాజకీయాలు మానుకోవాలని వారు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు టి. వెంకటరామిరెడ్డి, బి.వి రమణయ్య, అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, గండికోట మధు, పుట్టా శంకరయ్య,ఎస్టీ.రఫీ బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 83వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ,మనీ, హరి, దినేష్, లక్ష్మణ్,నవీన్, వీర మహిళలు పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి పోలీస్ స్టేషన్లో సిబ్బంది తక్కువ బాధితులు ఎక్కువ




ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ చంద్రగిరి పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరతతో సతమతమవుతున్న బాధితులు. రెండు నేషనల్ హైవేలు, పలు విద్యాసంస్థలు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నాయి. సిబ్బంది కొరతతో ఇప్పటికే విద్యానికేతన్ వద్ద ఉన్న అవుట్ పోస్ట్ వద్ద పోలీసులు లేని పరిస్థితి.ఉన్న అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న అధికారులు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సిబ్బంది ను నియమించాలని కోరుతున్న స్థానికులు.

# మహానాడులో టిడిపికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన అమరావతి హాస్పిటల్స్ అధినేతలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

నెల్లూరు జిల్లా, గూడూరు నియోజకవర్గ, గూడూరు పట్టణంలోని అమరావతి హాస్పిటల్ అధినేతలు, శ్రీమతి నిర్మల డాక్టర్ కె రమణయ్య దంపతులు 2026 మహానాడు సందర్భంగా, గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపికి లక్ష రూపా యలు విరాళం ప్రకటించడం జరిగింది. దీనికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీడియా ముఖంగా ప్రకటించడం జరిగింది,దీనికి ముందు లాస్ట్ టిడిపి సభ్యత్వంలో భాగంగా లక్ష రూపాయలు శాశ్వత సభ్యత్వం కూడా తీసుకోవడం జరిగింది, శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్, డాక్టర్ దంపతులను అభినందించారు అదేవిధంగా నాయకులు, పలువురు ప్రముఖులు ,డాక్టర్ దంపతులను అభినందించడం జరిగింది.

# పవిత్రమైన బక్రీద్ పండగ త్యాగానికి ప్రతిరూపం

## ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి నియోజకవర్గ ముస్లిం కు ఎంతో పవిత్రమైన'' బక్రీద్''పండగ అనేది త్యాగానికి ప్రతిరూపంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే పండగని ఈ పండగకు కుర్బానీలు ఇవ్వడం ముస్లింలు సంప్రదాయంగా భావించి జరుపుకునే పండుగని ముస్లిం సోదరులకు ఈద్ "ముబారక్" అనే తెలిపినారు పండగ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముస్లిం సోదరులకు మహానాడు కార్యక్రమం పాల్గొని ఈ సందర్భంగా ముస్లిం ఈద్ ముబారక్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ. టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాషా. పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కరీం. ఐ ఐ టి డి పి నియోజకవర్గ అధ్యక్షుడు ఖాదర్. నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి. సి ఎస్ . మస్తాన్. అస్మత్. మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు

# చంద్రగిరిలో రెండవ రోజు అంగరంగ వైభవంగా మహానాడు..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :



చంద్రగిరి నియోజకవర్గంలో రెండో రోజు మహానాడు అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రగిరి ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. పార్టీ వ్యవస్థాపకులు, తెలుగుజాతికి సగర్వ కారకుడు నందమూరి



తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నాయకులతో కలిసి నివాళులు అర్పించిన పులివర్తి సుధా రెడ్డి. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభిమానంగా.. ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మంగళగిరి ప్రధాన పార్టీ కార్యాలయంలో జరుగుతున్న



మహానాడు కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ లపై పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించిన పులివర్తి సుధా రెడ్డి .తెలుగుదేశం పార్టీ స్థాపించిన రోజు నుండి ఇప్పటి వరకు పార్టీలో సేవ చేస్తున్న పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, యువతకు పేరు పేరునా ధన్యవాదాలను తెలియజేశారు.మండలంలోని క్లస్టర్ల వారిగా మహానాడులో చేసిన తీర్మానాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని పులివర్తి సుధా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ రెడ్డి,శివ కోటిరెడ్డి, గిరిధర్ రెడ్డి,ఏ.వి. రమణమూర్తి, గౌస్ బాషా, ఏజిపల్లి బాల, ప్రవీణ్ రాయల్, ధనంజయ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, ఉగ్రాణం గురునాథం రెడ్డి, గోపీనాథ్,శంకర్ కే.కే.మూర్తి, మునిరత్నం రాయల్ ,రాజు రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలోత్యాగానికి ప్రతీకగా, బక్రీద్ పండుగ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.



రేణిగుంట మస్జిద్-ఎ-మదీనాలో శాంతియుతం గా ఈద్ నమాజ్ త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను రేణిగుంట పట్టణంలోని మస్జిద్-ఎ-మదీనాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం ప్రత్యేక ఈద్ నమాజ్ ను శాంతియుత వాతావరణంలో నిర్వహించా రు.ఈ సందర్భం గా పెద్ద సంఖ్యలో ముస్లింలు మస్జిద్‌కు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలు సుఖసం తోషాలతో ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థిం చారు. మత పెద్దలు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ త్యాగం, సేవాభావం, సోదరభావం మనిషి జీవితంలో ఎంతో ముఖ్యమని తెలిపారు.నమాజ్ అనంతరంఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# పాకాల మండలంలో రెండవరోజు టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులతో జనసంద్రమైన మహానాడు ప్రాంగణం -ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని దామలచెరువు, చెన్నుగారిపల్లిలో ఉన్న ప్రవేట్ హాల్‌లో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా గురువారం విచేశారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని'ని శ్యాలువతోసత్కరించి, పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.తెలు



గుదేశం పార్టీ వ్యవస్థాపకుడు తెలుగుజాతికి సగర్వ కారకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా స్థానిక నాయకులతో కలసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుల మతాలకు,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పరిపాలన కొనసాగిస్తున్నారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు.టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో డిజిటల్ డిస్ ప్లే పై వీక్షించారు.స్టేట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూలక్ష్మి హాజరయ్యారు.ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు తెలుగుజాతికి సగర్వ కారకుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నాయకులతో కలసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న నన్ను నా కష్టాన్ని, శ్రమను గుర్తించి ఈ స్థాయికి చేర్చందని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి రక్ష

## -మెప్మా సి ఎం ఎం చందన

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన ఉంటే ఆరోగ్యానికి రక్ష అని గూడూరు మెప్మా సీ ఎం ఎం చందన సూచించారు. గురువారం గూడూరు పట్టణంలోని మెప్మా కార్యాలయంలో పొదుపు మహిళలకు పరిశుభ్రత దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రుతుస్రావ అనుకూలం ప్రపంచం కోసం మనమందరం ఒకటవదాం అని నినాదంతో ముందుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఇఓ ఉష, ఆశా వాలంటీరు, టిఎల్ఎఫ్-1 అధ్యక్షులు సులోచనమ్మ ,టి ఎల్ ఎఫ్ ఆర్ పి లు లక్ష్మీ ,సుజాత , ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి లు, ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామా రావు జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్.టి ఆర్ జయంతి పురస్కరించుకొని కలెక్టరేట్ మీటింగ్ హాలు లో ఆయన చిత్రమతానికి పూల మాల వేసి జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్.టి.ఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్. ఓ. జి. నరసింహులు, సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్, జిల్లా టూరిజం ఆఫీసర్ జనార్దన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు. జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, డి ఆర్ ఓ జి.నరసింహులు సిపిఓ రాజశేఖర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట మండలంలో మహానాడు వేదికలను, పర్యవేక్షించిన కాళహస్తి ఎమ్మెల్యే., సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట పట్టణంలోని పలు ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో క్లస్టర్ 6 బుజ్జి నాయుడు, క్లస్టర్ 7 డిబి నాదన్, క్లస్టర్ 8 సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో మహానాడు రెండో రోజు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ



మూడు క్లస్టర్లలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాలకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందరిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈరోజు మా ఇంట్లో, మా ఊర్లో



, మా క్లస్టర్లతో మహానాడు పండుగ జరుపుకోవడమ్ అనేది ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు లక్షల మంది ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని పాల్గొనడం జరిగిందన్నారు. మా అన్న నందమూరి తారక రామారావు పుట్టినరోజు వేడుకలను శ్రీ కాళహస్తిలో ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. 12 క్లస్టర్లలో మహానాడు వేడుకలను బ్రహ్మాండంగా జరిగాయని తెలిపారు. ఈరోజు చంద్రబాబు నాయుడు, లోకేష్ కృషి వల్ల అనేక కంపెనీలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలుతెలిపిన పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



త్యాగం , విశ్వాసం ప్రతీక ఈ బక్రీద్ ... చంద్రగిరి నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీదు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని. చంద్రగిరిలో గురువారం ఉదయం ప్రత్యేక ఈద్ నమాజ్ ను శాంతియుత



వాతావరణంలో నిర్వహించారు.ముస్లిం మతపెద్దలు, సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత పెద్దలు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ త్యాగం, సేవాభావం, సోదర భావం, మనిషి జీవితంలో ఎంతో ముఖ్యమని తెలిపారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూనేను మతాలతో.. కులాలతో రాజకీయం చేయను ... ఇప్పటివరకు చంద్రగిరి ముస్లిం సోదరులకుఅన్నిరకాలుగా సహాయపడుతున్నా .. న్యాయబద్ధంగా ఇంకా సహాయపడుతా అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూమసీదుకు , షాది మహల్ మరియు రోడ్డు నిర్మాణంలోనూ ఎమ్మెల్యే చేసిన సహాయ సహకారాలు మరువలేము , మేము ఎప్పుడూ మీకు రుణపడి ఉంటాము అని చంద్రగిరి ముస్లిం సోదరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లు ఎన్ .టి. రామారావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎన్ .టి. రామారావు ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు పాలనాపంమైన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. సామాజిక పెన్షన్లు, మహిళలకు ఆస్తిలో హక్కు, పేదల ఆరోగ్య భద్రతకు 2 రూపాయలకే కిలో బియ్యం వంటి ఎన్నో పథకాలను తీసుకువచ్చారన్నారు. రాజకీయవేత్తగానే కాక నటుడిగా కూడా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన నటనకు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు. ప్రజలకు మెరుగైన పాలనతో పాటు ప్రజలకు సంతృప్తికరమైన రీతిలో సేవలను అందించేందుకు ప్రాధాన్యతను ఇచ్చేవారన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేదలు, రైతుల సంక్షేమానికి డా. నందమూరి తారక రామారావు ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారన్నారు.

పార్టీని స్థాపించిన 9 నెలల కాలం లోనే అధికారాన్ని చేపట్టి, ముఖ్యమంత్రి పదవి చేపట్టి చరిత్ర సృష్టించారన్నారు. సామాజిక పెన్షన్లను అన్న రామారావు30 రూపాయలతో ప్రవేశపెట్టారని, ఆ పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు 4 వేల రూపాయలకు తీసువెళ్లారన్నా రు. ప్రజల ఆహారభద్రతకు 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. పేదప్రజలకు కూడు, గూడు, నీడ అందిస్తానని వాగ్దానం చేసి అమలు చేసి చూపించారన్నా రు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, ఆర్డీఓ కె. లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, ఎస్డిసి భాస్కర్, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, పర్యాటకాధికారి పట్టాభి రామయ్య, ఐసిడిఎస్ పీడీ శారద, ఎల్డిఎమ్ నీలాద్రి, కలెక్టరేట్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# తెలుగు వారి ఘనత ప్రపంచానికి చాటింది.... ఎన్టీఆర్

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**



స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి గారి 103వ జయంతిని పురస్కరించుకుని జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. రాజకీయాల్లో విలువలు, ప్రజల పట్ల నిబద్ధత, సేవా భావం ఎలా ఉండాలో ఎన్టీఆర్ తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ఆశయాలను నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. ప్రజా సేవే పరమావధిగా భావించి రాజకీయాలను ప్రజలకు అంకితం చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రతి కార్యకర్త ఎన్టీఆర్ ఆశయాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి కూటమి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, పోలవరం ఎస్టీ సెల్ అధ్యక్షుడు చాపా రవి, మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీకి అభివృద్ధి వద్దు.. రప్పా.. రప్పా నినాదమే ముద్దు

- ప్రజలే ఆ పార్టీకి గొడ్డలి పార్టీ అని పేరు పెట్టారు
- కామవరపుకోట మహానాడులో మంత్రి సారథి ధ్వజం

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**



ఐదేళ్ల పాలనలో ఏపీని విధ్వంసం చేసి ప్రతి పక్షంలో కూర్చొన్న వైసీపీ ఇప్పుడు రప్పా.. రప్పా నరుకుతాం అనే నినాదాన్ని ప్రధాన ఎజెండాగా పెట్టుకుందని రాష్ట్ర గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి విమర్శించారు. కామవరపుకోటలో గురువారం మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ అధ్యక్షతన ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రెండో రోజు మహానాడులో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైసీపీ గొడ్డలి పార్టీ అని మేం చెప్పడం లేదని.. రాష్ట్ర ప్రజలే ఆ పార్టీకి గొడ్డలి పార్టీ అని పేరు పెట్టారని సారథి ఎద్దేవా చేశారు. వైసీపీ 11 సీట్లకు పరిమితం అయినా కూడా 2029లో మేం వస్తాం అందరి అంతు చూస్తాం... అధికారుల సంగతి తేలుస్తాం అని బెదిరింపులకు పాల్పడుతుండడం చూస్తుంటే.. ఆ పార్టీ అధికారంలోకి వస్తే ఎంత దారుణపాలన కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ యువకుడు, మంచి విజన్ ఉన్న వాడు అని.. మీ నియోజకవర్గానికి ఎప్పుడు ఏం కావాల్సినా జిల్లా మంత్రిగా వెంటనే ఆ పని చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ వర్చువల్ మహానాడులో తొలి రోజు రాష్ట్రంలోనే ఏలూరు పార్లమెంటు ప్రథమస్థానంలో ఉండడం.. అందులోనూ చింతలపూడి నియోజకవర్గం తొలిప్లేసులో ఉండడానికి ఇక్కడ కార్యకర్తలే కారణం అని ప్రశంసించారు. ఈ నియోజకవర్గంలో ఘంటా మురళీ, ముత్తారెడ్డి, మండవ లక్ష్మణరావు, కోనేరు సుబ్బారావు లాంటి సీనియర్ నేతలు ఎందరో ఉండడం తన అదృష్టం అన్నారు. పార్థసారథి తనకు అత్యంత ఇష్టమైన మంత్రి అని.. ఆయన ఎప్పుడు ఏ సాయం అయినా చేస్తారంటూ కొనియాడారు. పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం వచ్చాకే పేదోడికి కడుపు నిండా తిండి, ఇళ్లు వచ్చాయన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ మాట్లాడుతూ ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తర్వాతే పేదలు, బడుగు బలహీనవర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగిందన్నారు. కామవరపుకోటలో కార్యకర్తలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చందాలు వేసుకుని.. మహానాడు గ్రాండ్‌గా చేయాలని... మంత్రిని తీసుకు రావాలని పట్టుబట్టారని తెలిపారు. కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆంధ్రుల ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించారని... తెలుగుదేశంతోనే మన భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్తారెడ్డి మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేసేందుకు మంత్రి పార్థసారథి చొరవ తీసుకోవాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, నియోజకవర్గ పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్లు కోనేరు వెంకట సుబ్బారావు, జగ్గవరపు ముత్తారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ డాన్ బొబ్బిలి, మద్దిపోటి నాగేశ్వర రాంబాబు, మాజీ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి పాలకవర్గ సభ్యురాలు పెండ్యాల భవాని తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## సీబీజీ ప్లాంట్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో ప్రతిపాదిత 20 టిపిడి కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్‌కు సంబంధించి గ్రామ ప్రజల్లో నెలకొన్న సందేహాలు, ఆందోళనలను నివృత్తి చేయేందుకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ప్లాంట్‌కు కేటాయించిన స్థలం వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి, ఎన్ఆర్ఈడీసీఏపీ, రెవెన్యూ, గ్రామాభివృద్ధి తదితర శాఖల అధికారులు పాల్గొని ప్లాంట్ నిర్మాణం, ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు తదితర అంశాలపై ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ కార్యక్రమానికి హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# రొయ్యలను ఆర్మీ ఆహారంలో చేర్చేలా కృషి చేస్తా

### ఎంపీ పాక సత్యనారాయణ

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



రొయ్యలను మాంసం బదులు గా ఆర్మీ ఆహారంలో చేర్చేలా కృషి చేస్తా నని ఎంపీ పాక వెంకట సత్యనారాయణ తెలిపారు. భీమవరంలోని పార్టీ కార్యాలయం లో శుభాకాంక్షలు తెలిపిన అనంతరం అక్వా రైతుల సమస్య లు కొందరు బీజేపీ నాయకులు అయన దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంగా అయన మాట్లాడారు. ఈ మేరకు స్థానిక విలేకరుల కు వివరాలు తెలిపారు. పాకవెంకటసత్యనారాయణమాట్లాడుతూపశ్చిమగోదావరి కి సంబంధించినటువంటి రొయ్యల సాగుకి గిట్టుబాటు ధర కల్పించాలని కిలో మాంసం వెయ్యి రూపాయలు ఉన్నప్పటికీ రొయ్యలు ధర రూ.300 కూడా లేదని వీటి ఉత్పత్తిపంపిణీ నీమధ్యాహ్నం భోజనం మరియు సైనికుల ఆహారానికి పంపిణీ చేసినట్లయితే ఇటు రైతులకి అటు పౌష్టికాహారానికి ఎంతో బాగుంటుందని అక్కడ రాజ్యసభలోను మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌తో మాట్లాడతా నని తెలియజేశారు. రాజ్యసభ సభ్యులుగా మొదటి సంవత్సరంలో తన నిధుల నుంచి బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన కొన్ని అసంపూర్తిగా ఉన్నటు వంటి కమ్యూనిటీ హాల్స్‌కి మురుగు కాలువలకి స్మశాన వాటిక లకు రూ.కోటి 50 లక్షల వరకు నిధులు ఇవ్వడం జరిగిందని ఎంపీ పాక తెలిపారు. ఎంపీ పాక ను కలసిన వారిలో బీజేపీ నాయకులు ఉన్నామట్ల కభర్ది, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, వీరాజీ వున్నారు.

### తుని నియోజకవర్గంలో

# అట్టహాసంగా ముగిసిన టీడీపీ మహానాడు వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి-తుని**




తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు, ఎన్టీఆర్ జయంతి వేడుకలు పార్టీ శ్రేణుల ఆనందోత్సవాల మధ్య అట్టహాసంగా ముగిశాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పది క్లస్టర్ల పరిధిలో రెండు రోజుల పాటు వర్చువల్ విధానంలో ఈ మహానాడు కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తేటగుంటలోని క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరై, పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుని పట్టణ శివారులోని అతిథి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన క్లస్టర్ మహానాడు సభకు విచ్చేసిన ఆమె, టీడీపీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి అంజలి ఘటించారు. తుని పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే మహానాడును పురస్కరించుకుని నిర్వహించిన లక్కీ డిప్ విజేతలకు యనమల దివ్య చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. పట్టణ ప్రాంతాలతో పాటే మండలాల్లోనూ మహానాడు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తొండంగి మండలంలోని చోడిపల్లిపేట క్లస్టర్ వద్ద, అలాగే కోటనందూరు మండల పరిధిలోని రెండు క్లస్టర్లలో జరిగిన వేడుకలకు సైతం యనమల దివ్య హాజరై ఎన్టీఆర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పార్టీ పండుగను టీడీపీ కుటుంబ సభ్యులంతా కలిసికట్టుగా విజయవంతం చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహానాడు సభలను దిగ్విజయం చేసిన పార్టీ యంత్రాంగానికి, నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కైకలూరులో బిజెపి మహా ప్రశిక్షణ అభియాన్ ప్రారంభం.

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్య.**

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**



ఏలూరు జిల్లా కైకలూరులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్--2026 కార్యక్రమం ఘనంగా ప్రారం భమైంది. ఈ ప్రశిక్షణ వర్గానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ముఖ్య వక్తగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతమే బిజెపి ఆలోచనా విధానానికి మూలమని పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని, సేవా భావంతో పని చేస్తూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృ ద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత, ప్రజా సేవే కార్యకర్తలకు ప్రధాన ఆయుధాలని తెలిపారు. ప్రశిక్షణ వర్గంలో పార్టీ భావజాలం, సంస్థా గత నిర్మాణం, సామాజిక మాధ్యమాల వినియోగం, ప్రజా సమస్యలపై పోరాట విధానం వంటి అంశాలపై ప్రత్యేక కాలాంశాలు నిర్వహించారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజానగరంలో ఘనంగా 'మహానాడు' వేడుకలు:

**-ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన నేతలు**

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**



మండలంలోని రాజానగరంలో క్లస్టర్-6 ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఉత్సా హభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని గురువారం ఈ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిం చబడింది. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, నాయకులందరూ కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలధార-జలహారతితో చెరువులకు పునర్జీవం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**




ఏలూరు జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార-జలహారతి పనులు చురుకుగా సాగుతూ చెరువులు, కాల్వలు, కుంటలకు పునర్జీవం పోస్తున్నాయి. ఆగిరిపల్లి మండలంలోని బొద్దనపల్లి మైనర్ ఇరిగేషన్ చెరువులో పూడికతీత చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచగా, సింహాద్రి అప్పారావుపేట, కె.ఈదర గ్రామాల్లో ఫీడర్ ఛానళ్ల మరమ్మత్తులు, ముళ్ల చెట్ల తొలగింపు పనులు పూర్తి చేసి నీటిపారుదల సౌకర్యాన్ని మెరుగుపరిచారు. ఈ పనుల ద్వారా ఉపాధి హామీ కూలీలకు అందరికీ కలిపి 2,361 పనిదినాలు కల్పించి రూ.6,54,366 వేతనంగా చెల్లించారు. జల సంరక్షణ చర్యలతో భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు సాగునీటి అందుబాటు మెరుగై గ్రామాల్లో జలకళ సంతరించుకుంటోంది.

## అత్యంత వైభవంగా మహానాడు వేడుకల ముగింపు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి, కొత్తఈదర గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ పసుపు పండు గలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా పార్టీ నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడు వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం పార్టీకి సేవలందించిన సీనియర్ నాయకులను గుర్తించి వారికి దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమం మొత్తం పార్టీ జెండాలు, నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. చివరగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, టౌన్ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు మాట్లాడుతూ మహానాడు వేడుకలను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఆగిరిపల్లి గ్రామంలోని బ్రాహ్మణ బజారులో పొన్నం వెంకట లక్ష్మణరావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడని, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పామర్తి నరసింహారావు, మడిపల్లి గోపాల్, మాదల బుజ్జి మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహానేత ఎన్టీఆర్ జీవితం నేటి తరానికి ఆదర్శం

**సైకిల్‌పై కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి**

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ధీశాలి**





ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు కలెక్టరేట్‌లో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజి ప్రత్యేకత చాటుకున్నారు. ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన కలెక్టరేట్‌కు సైకిల్‌పై వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.పేదల పక్షపాతి.. సుపరిపాలనా దక్షుడుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి, ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన నిలిచారని కొని యా డారు. ప్రజా సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని, సామాన్య ప్రజల అభ్యున్నతికి ఆయన విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేతగా ఎన్టీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఆయన అందించిన సేవలు, ఆయన ఆశయాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం.– డీకే బాలాజి, జిల్లా కలెక్టర్కార్యక్రమంలో పాల్గొన్న అధికారులుఈ ఘన నివాళి కార్యక్రమంలో విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, కలెక్టరేట్ ఏవో (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) రాధిక, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## లక్ష్యం స్వచ్ఛ మచిలీపట్నంనగర సుందరీకరణే ప్రభుత్వ ధ్యేయం ఆర్టీసీ డిఎం టి.పెద్దిరాజు

**45వ డివిజన్‌లో జోరుగా ఆపరేషన్ క్లీన్ స్వీప్.. మూడో రోజుకు చేరిన పారిశుధ్య యజ్ఞం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం నగరాన్ని సుందరంగా, పచ్చదనంతో తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు పిలుపునిచ్చారు. నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి గానుగ కొట్టుకు వెళ్లే రోడ్డు వరకు గురువారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం మూడవరోజుకు చేరింది.ఈ సందర్భంగా 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ ఇన్‌చార్జ్ పి.వి. ఫణి కుమార్ తదితరులు క్షేత్రస్థాయిలోకి దిగి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. రోడ్లను ఊడ్చి శుభ్రపరచడంతో పాటు, మురుగుతో నిండిపోయిన బస్టాండ్‌లోని డ్రైనేజీ పూడి కను స్వయంగా తీయించారు.వ్యాపారస్తులకు అవగాహన: డస్ట్‌బిన్లు తప్పనిసరిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్టీసీ డీఎం టి.పెద్దిరాజు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జేటి బస్టాండు చుట్టుపక్కల గల షాపుల యజమానులతో మాట్లాడి అవగాహన కల్పించారు. రోడ్లపై టీ గ్లాసులు, ప్లాస్టిక్ వస్తువులు, వాటర్ బాటిల్స్ పడేయకూడదు. ప్రతి వ్యాపారి తమ షాపుల ముందు తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఉంచుకోవాలి. చెత్తను వాటిలోనే వేసి శానిటేషన్ సిబ్బందికి అందజేయాలి. పరిసరాలు పచ్చదనం, పరిశుభ్రతతో ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుంది.మంత్రి కొల్లు రవీంద్ర సంకల్పంతో ముందడుగు పి.వి. ఫణి కుమార్బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ 45వ డివిజన్ ఇన్‌చార్జ్ పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు, సూచనలతో డివిజన్‌లో ప్రతిరోజు ఆపరేషన్ క్లీన్ స్వీప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల బాధ్యత మచిలీపట్నాన్ని స్వచ్ఛ సుందర నగరంగా మార్చే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది.

ఆదర్శ డివిజన్‌గా..: ప్రజల సహకారం, మంత్రి కొల్లు రవీంద్ర అండదండలతో 45వ డివిజన్‌ను పచ్చదనం, పరిశుభ్రతలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం.పాల్గొన్న ప్రముఖులుఈ పారిశుధ్య విప్లవంలో డివిజన్ స్వచ్ఛ సైనికులు గంజాల రవికుమార్, అంజిలతో పాటు 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మచిలీపట్నం బస్టాండ్ సెంటర్‌లో నివాళులు



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు మచిలీపట్నంలో అత్యంత వైభవంగా జరిగాయి. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టీ ఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించాయి.ఈ కార్య క్రమంలో కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, సీనియర్ నాయకుడు గొర్రె పాటి గోపీచంద్, నియోజకవర్గ అబ్జర్వర్ అనిల్, క్లస్టర్ ఇంచార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం, లోగిశెట్టి స్వామి, పి.వి. ఫణి కుమార్ సహా పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.రాజకీయాల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం గోపు సత్యనారాయణఈ సందర్భంగా కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని, ఆయన ఆశయాలను కొనియాడారు.ఆత్మగౌరవ ప్రతీక తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్.ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీని స్థాపించారు.చారిత్రాత్మక సంస్కర ణలు రూ.2 కే కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు వంటి విప్లవాత్మక పథకాలతో పేదల అభ్యు న్నతికి కృషి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.నైతిక విలువలు రాజకీయాల్లో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన మహానుభావుడిగా ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడు.ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యం గొర్రెపాటి గోపీచంద్సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మా ట్లాడుతూ ఎన్టీఆర్ చూపిన బాటలో కార్యకర్తలు నడవాలని పిలుపునిచ్చారు.మహోన్నత వ్యక్తి నటుడి గా కోట్లాది మంది అభిమానాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా, ప్రజా నాయకుడిగా నిరంతరం పేదల సంక్షేమం కోసం అహర్ని శలు శ్రమించారు.కార్యకర్తలకు పిలుపు ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని 'జోహార్ ఎన్టీఆర్' అంటూ నినాదాలు చేశారు.



## మహానాడు – "ప్రజల పండుగ": రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం

**టీడీపీ సంచలన నిర్ణయం వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33%సీట్లు!**

**స్త్రీ శక్తిని 'మహాశక్తి'గా మార్చే దిశగా లోకేష్ చరిత్రాత్మక తీర్మానం..**

**జగన్‌పై సొంత పార్టీలో 'అసంతృప్తి**

**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు...**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహానాడు-2026', రాజకీయ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈసారి 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ వేడుక, మహిళా సాధికారతకు అద్దం పడుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహానాడు వేదికగా చేసిన ప్రకటన రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినా, పొందకపోయినా.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం అసెంబ్లీ, లోక్ సభ సీట్లు కేటాయించాలని తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కొనియాడారు. టీడీపీ భవిష్యత్తును నడిపించడంలో మహిళలు పురుషులతో సమానంగా అడుగులు వేయాలి. మనకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు అవసరం" అని నారా లోకేష్ చేసిన పిలుపు మహానాడులో ప్రధానాకర్షణగా నిలిచింది.పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలకు మార్గదర్శకంగా నిలుస్తుందని సానా సతీష్ బాబు తెలిపారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, ఇది తెలుగు ప్రజలందరి పండుగని ఆయన పేర్కొన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రిడ్ విధా నంలో నిర్వహిస్తున్న మహానాడుకు కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన లభిస్తోం ది. జగన్‌పై సొంత పార్టీలో 'అసంతృప్తి సెగలుమరోవైపు, ప్రతిపక్ష నేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తీరుపై ఎంపీ సానా సతీష్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ తీసుకుంటున్న నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడంతో ఆయన సొంత పార్టీ కార్యకర్తలే అసహనానికి గురవుతున్నారని ఆరోపించారు. రాజకీయంగా అభద్రతా భావంతో ఉన్న జగన్, రోజురోజుకూ ప్రజల్లో పట్టు కోల్పోతున్నారని విమర్శించారు. ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేని నిర్ణయాలు తీసుకుంటూ, తన పార్టీని జగన్ గందరగోళంలోకి నెట్టేస్తున్నారు" అని ఎంపీ ఎద్దేవా చేశారు.



## పెట్రోల్, డీజిల్, గ్యాస ధరలను వెంటనే తగ్గించాలి సిఐటియు డిమాండ్

**చల్లారస్తా సెంటర్‌లో ఆటో కార్మికుల భారీ నిరసన..**

**సామాన్యులపై మోయలేని భారం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నంలోని చల్లారస్తా సెంటర్ వద్ద నవచైతన్య ఆటో వర్కర్స్ యూనియన్ (CITU అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో గురు వారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరస నకు ఆటో యూనియన్ అధ్యక్షులు సిహెచ్. శివారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మచిలీపట్నం కన్వీనర్ సిహెచ్. జయరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. రాజేష్, పట్టణ కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం, సిఐటియు జిల్లా నాయకులు టి. చంద్రపాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.కార్మికులు, ప్రజలపై మోయలేని భారంఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చమురు ధరల పెంపు వల్ల రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ముఖ్యంగా ఆటో కార్మికులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగు సార్లు ధరల పెంపు: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం మే నెలలోనే, 10 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల నడుము విరిచిందని మండిపడ్డారు. ఆటో కార్మికుల కష్టాలు: ఎంతోమంది అప్పులు చేసి, ఆటోలు కొనుక్కొని, నెలనెలా ఈఎంఐలు కడుతూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుత ధరల పెరుగుదల వల్ల వారికి కిరాయిలు దొరక్క, ఈఎంఐలు కట్టలేక తీవ్రంగా నష్టపోతున్నారు. నిత్యావసరాల ధరలకు రెక్కలు: డీజిల్, పెట్రోల్ ధరల పెంపు వల్ల రవాణా ఛార్జీలు పెరిగి, మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఇది సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరం చేస్తోందని ధ్వజమెత్తారు. కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారు – కూటమి ప్రభుత్వం లొంగుబాటు:ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు:"గోదావరి బేసిన్ చమురు నిక్షేపాలను రిలయన్స్ సంస్థకు కట్టబెట్టారు. మన రాష్ట్రానికి రావాల్సిన వాటాను అడగడంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా లొంగిపోయింది. " మన జిల్లాలోని పామర్రు చమురు నిక్షేపాలను ప్రభుత్వ రంగ సంస్థ అయిన ' ఓ ఎ న్‌జీసీ' (ONGC) కి ఇవ్వకుండా, గతంలో తమిళనాడులో రక్తపాతం సృష్టిం చిన 'వేదాంత' కంపెనీకి అప్పగించడానికి కసరత్తు చేయడం ఎవరి ప్రయోజనాల కోసమని వారు ప్రశ్నించారు.పన్నుల దోపిడీ ఆపాలి:ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలోనే ఇంధనంపై విపరీతమైన పన్నులు విధిస్తున్నారని నేతలు విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ, ఇక్కడ మాత్రం ధరలు పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను పట్టించుకోని పాలకులు.. ప్రజాప్రతినిధుల జీతాలు, రీఛార్జ్ భత్యాలు మాత్రం భారీగా పెంచుకుంటున్నారని ఆరోపించారు.డిమాండ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పన్నుల భారాన్ని తగ్గించాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా సిఐటియు నిరంతరం పోరాడుతుందని, కార్మిక వర్గం అంతా ఈ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ అధ్యక్షులు మిర్యాల ఆనంద్ బెనర్జీ, ఆటో యూనియన్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.




## రైతులకు షాక్ ఇస్తున్న హైటెన్షన్ లైన్లు





**ముందస్తు సమాచారం లేకుండానే కొత్తపూడి పొలాల్లో మార్కింగ్స్**

**భూసేకరణ చేసి, పూర్తి పరిహారం ఇచ్చాకే పనులు ప్రారంభించాలి: మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్**

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం పొట్లపాలెం పంచాయితీ పరిధిలోని కొత్తపూడి గ్రామ దళిత, పేద రైతుల పొలాల్లో ముందస్తు సమాచారం లేకుండా హైటెన్షన్ విద్యు త్ లైన్ల కోసం రెవెన్యూ అధికారులు మార్కిం గ్లు ఇవ్వడంపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గ్రామంలో పర్యటించిన ఆయన, రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి వైఎస్సార్సీపీ పూర్తి మద్ద తుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అధికారుల తీరును, ప్రస్తుత ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు.నాడు ఫ్రీహోల్డ్... నేడు నిర్వీర్యం 1994-95 కాలంలో నాటి ప్రభుత్వం ఇక్కడి దళిత, పేద కుటుంబాల కు జీవనాధారంగా తలా ఒక ఎకరం భూమిని పట్టాల రూపంలో పంపిణీ చేసింది. గత జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో ఆ పేదల కలలను నిజం చేస్తూ, ఆ పట్టా భూములన్నింటినీ సర్వహక్కులతో కూడిన ప్రైవేట్ ఆస్తులుగా (ఫ్రీహోల్డ్) మార్చడం జరిగింది. కానీ నేడు మచిలీపట్నం పోర్ట్ అవసరాల పేరుతో ఆ భూములను నిలువునా ముంచేందుకు అధికారులు సిద్ధమ య్యారు. పేర్ని నాని, మాజీ మంత్రిరైతుల ఆవేద న ఆత్మహ త్యలే శరణ్యంఎలాంటి ముందస్తు నోటీసు లు లేదా సమాచారం ఇవ్వకుండా, ఉన్నపళంగా రెవె న్యూ అధికారులు వచ్చి పొలాల మధ్యలో హెవీ విద్యుత్ టవర్ల కోసం మార్కింగ్స్ వేసి వెళ్లడంపై రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.భూమి విలువ శూన్యం పొలాల మీదుగా హై ఓల్టేజ్ విద్యుత్ లైన్లు పోతే, భవి ష్యత్తులో ఆ భూమిని ఎవరూ కొనరని, కనీసం బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకోవడానికి కూడా పనికిరాకుండా పోతుం దని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకైక భరోసా కోల్పోయే ప్రమాదం ఎన్నో కష్టాల్లో ఉన్న తమ కుటుంబా లకు ఈ ఎకరం భూమే ఏకైక జీవనాధారమని, దీన్ని కూడా నిర్వీర్యం చేస్తే తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతు లు ఆందోళన చెందుతున్నారు.రైతులకు న్యాయం చేయాల్సిందే డిమాండ్లుపాల కులకు మరియు అధికారులకు పేర్ని నాని ఈ క్రింది డిమాం డ్లను స్పష్టం చేశారుపూర్తి భూసేకరణ జరపాలి కేవలం విద్యుత్ టవర్లు వేసి వదిలేయడం కుదరదు. ఆ లైన్లు వెళ్లే పొలాలన్నింటినీ ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేసి, భూసేకరణ చట్టం కింద రైతులకు తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలి.గత ప్రభుత్వ తరహాలోనే న్యాయం జరగాలి గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పోర్ట్ లేదా ఇతర అవసరాల కోసం అసైన్డ్ భూములను సేకరించినప్పుడు, రైతులతో మాట్లాడి, వారు సంతోషపడేలా అత్యుత్తమ పరిహారాన్ని అందించిందని గుర్తుచేశారు.పరిహారం ఇచ్చాకే పనులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అదే రీతిలో స్పందించి, రైతులకు సరైన న్యాయం చేయాలి. రైతులు చిరునవ్వుతో భూములను అప్పగించేలా నష్టపరిహారం చెల్లించిన తర్వాతే అక్కడ పనులు ప్రారంభించాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. పేద రైతుల పొలాల్లో బలవంతంగా పనులు చేపడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

## ప్రైవేటు రంగంలోనూ పారిశ్రామికవాడల అభివృద్ధి

**- జాయింట్ వెంచర్‌గా పారిశ్రామిక పార్కుల ఏర్పాటు**

**- ఔత్సాహిక భూ యజమానులకు గొప్ప అవకాశం**

**- ఈ చొరవలో భాగస్వాములయ్యేందుకు ముందుకు రావాలి**

**- జిల్లాల కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనగా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని.. పెట్టుబ డులను, పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తోందని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జిల్లాలో ప్రైవేటు రంగంలోనూ పారిశ్రామిక వాడల అభివృద్ధికి చొరవ చూపుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పారిశ్రామిక వృద్ధిని పరుగులు పెట్టించేందుకు వీలుగా పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించేందుకు జాయింట్ వెంచర్ విధానంలో ప్రభుత్వం.. ప్రైవేటు భూయ జ మానులతో కలిసి ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొ న్నారు.

ఈ మేరకు ఆయన గురువారమిక్కడ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త చొరవ భూయజమానులకు గొప్ప అవకాశమన్నారు. వనరులు, అవకాశాలు, నైపుణ్యమున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దిశగా ప్రభుత్వం వడివడిగా అడుగులేస్తోందని.. పెద్దఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని ఉపయోగించుకుని ప్రైవేట్ రంగంలోని భూ యజమానులతో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ప్రభుత్వం డెవలపర్‌గా వ్యవహరించి, ఆ భూమిలో పరిశ్రమలకు అవసరమైన అన్నిమౌలిక వసతులు కల్పించి పారిశ్రామిక పార్కుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్కును ఔత్సాహిక పారిశ్రామి కవేత్తలకు అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు.

ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేసిన పారిశ్రామిక పార్కులకు అదనంగా అందుబాటులోకి వచ్చే కొత్త జాయింట్ వెంచర్ పారిశ్రామిక పార్కులు నవతరం, యువ పారిశ్రామికవేత్తలకు గొప్ప వరమని.. ఈ ప్రయత్నం భూయజమానులకు కూడా మంచి అవకాశమన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన భూయజమానులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్వెస్టర్ డెస్క్ ఇన్‌ఛార్జ్ అధికారి, జిల్లాపరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ (98857 29555)ను వ్యక్తిగతంగా లేదా ఫోన్‌ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

## తాళ్లపాలెం మావుళ్ళమ్మ జాతర మహోత్సవాల్లో మంత్రి కందుల దుర్గేష్

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దుర్గేష్
- రాష్ట్రం, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ప్రార్థన

**ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు**

నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న గ్రామ దేవత శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర మహోత్సవాలకు విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్‌కి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న మంత్రి, ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, ముఖ్యంగా నిడదవోలు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ, ఇక్కడి ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను." అన్నారు. జాతర ప్రాంగణానికి తరలివచ్చిన భక్తులు, ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామచంద్రపురం మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ బహుకరణ

### మంత్రి వాసంశెట్టి శుభాష్ మీదుగా అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

ఆంధ్రుల ఆరాధ్య దైవం, మహానేత నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘనంగా ప్రారంభించారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం మహానాడు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పాల్గొని వాటర్ ట్యాంక్‌ను రామచంద్రపురం పురపాలక సంఘానికి దత్తతగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ లాంఛనంగా వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించి మహిళలకు తాగునీటిని అందించారు. ప్రజల దాహార్తిని తీర్చే దిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్




**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్**

సర్పవరం పరిసర ప్రాంతాల్లో పట్టపగలు ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని సర్పవరం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎస్డీపీవో పాటిల్ దేవ్‌రాజ్ మనీష్ పర్యవేక్షణలో సర్పవరం సీఐ సిహెచ్. ప్రకాష్, ఎస్ఐ ఎం. యేసుబాబు, క్రైమ్ ఎస్ఐ బి. వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రత్యేక బృందం నిందితుడిని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద నుంచి రూ. 32 లక్షల విలువైన 225 గ్రాముల బంగారు ఆభరణాలు, దొంగతనాలకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆరు పగటి ఇంటి దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. అరెస్ట్ అయిన నిందితుడు ములపర్తి దుర్గ ప్రసాద్ అలియాస్ నాని ప్రసాద్, రేచర్లపేట, కాకినాడకు చెందినవాడని పోలీ సులు తెలిపారు. పగటి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. కాకినాడ ఆర్టీవో కార్యాలయం సమీపంలోని కోటయ్య కన్వెన్షన్ హాల్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చారిత్రాత్మక నిర్ణయం

### మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

తమ పార్టీ మహిళలు కోసం 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు అధిష్టానం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్లు పేర్కొన్నారు. ఈ మేరకు మహానాడు రెండోరోజు కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం కోలంక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు, నియోజకవర్గ పరిశీలకురాలు మజ్జి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యంలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండోరోజు హైబ్రిడ్ మహానాడు ఉత్సాహభరితంగా జరుగుతుందన్నారు. మహిళలకు పెద్ద పీట వేస్తూ అధిష్టానం పలు కీలక తీర్మానాలు చేయడం హర్షనీయమన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడంతోపాటు, సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పాలన సాగుతుందని, వైసీపీకు టిడిపి పార్టీకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చమత్కరించారు. జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ వ్యాధి లాంటి వాడని, జే బ్రాండ్ పేరుతో నకిలీ మద్యం, గంజాయి, అక్రమ మైనింగ్‌లను పెంచి పోషించిన ఘనత జగన్ దేఅన్నారు. కూటమి టిడిపి పార్టీ కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా ఎవరైనా అకాల మరణం చెందితే ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి మాట్లాడుతూ రానున్న 2029 ఎన్నికల్లో తమ పార్టీ మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు కోసం అధిష్టానం తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం 33% అమలు చేసేందుకు చేసిన ప్రయత్నాలు విపక్షాల వల్ల అమలు కాకపోయినా, మహిళా సాధికారత లక్ష్యంగా టిడిపి ఈ నిర్ణయం తీసుకోవడం మహిళ లోకానికి ఇచ్చే గౌరవంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో 1875 క్లస్టర్లలో విజయవంతంగా హైబ్రిడ్ మహానాడు రికార్డు స్థాయిలో జరిగిందన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారం చేపట్టిన ఎన్టీఆర్ ఆశయ సాధనలో సీఎం చంద్రబాబు నాయుడు, పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు మజ్జి పద్మావతి, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ వనుం వీరబ్రహ్మం, కో క్లస్టర్ దదాల సత్తిబాబు, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, రేవు శ్రీను, సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పలువురు సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం టి.మామిడాడ, గొల్లపాలెం, వెల్ల గ్రామాల్లో జరిగిన మహానాడులో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు.

## ఆడబిడ్డ కన్నీరు తుడిచిన మంత్రి కందుల దుర్గేష్

- పేదల భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు: మంత్రి కందుల దుర్గేష్
- వైసీపీ నేత భూదౌర్జన్యంపై మంత్రి దుర్గేష్ సీరియస్.. స్టేషన్‌కు పిలిపించి ఆరా తీయాలని ఆదేశం
- చట్టం ముందు ఎవరూ అతీతులు కారు.. బాధితురాలికి తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని సూచన

**ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు**

సమాజంలో అండలేని మహిళలపై, పేదలపై జరిగే అన్యాయాలను సహించేది లేదని, ప్రతి ఒక్క ఆడబిడ్డకు కూటమి ప్రభుత్వం రక్షణగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరోసారి నిరూపించారు. నిడదవోలు పట్టణం సుబ్బరాజుపేటకు చెందిన మాంద్రుమాక శీలావతి అనే నిస్సహాయ మహిళకు జరిగిన అన్యాయంపై మంత్రి దుర్గేష్ తక్షణమే స్పందించి, ఆమెకు కొండంత అండగా నిలిచారు. గురువారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ని కలిసిన శీలావతి అనే మహిళ కన్నీరుమున్నీరవుతూ తన ఆవేదనను పంచుకున్నారు. సుబ్బరాజుపేట గ్రామంలో తమకు వారసత్వంగా వచ్చిన, తమ బతుకుదెరువుకు ఆధారమైన 5 సెంట్ల స్థలాన్ని వైసీపీకి చెందిన ఊర్ల హరికృష్ణ అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని మంత్రి దుర్గేష్ ఎదుట వాపోయారు. తాను అత్తగారింటికి (దెందులూరు) వెళ్లిన సమయాన్ని అదునుగా చూసుకుని, అధికారం, బలగంతో ఆ స్థలం తనదేనంటూ సదరు వ్యక్తి దౌర్జన్యానికి దిగాడని, న్యాయం చేయమని ప్రశ్నిస్తే కనీసం మహిళ అని కూడా చూడకుండా భౌతిక దాడులకు తెగబడ్డారని ఆమె కన్నీళ్లతో మంత్రి దుర్గేష్ కి ఫిర్యాదు చేశారు. గతంలో అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడంతో, ఆఖరి ప్రయత్నంగా మంత్రి దుర్గేష్ ని నమ్ముకుని వచ్చానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళ కన్నీళ్లు, ఆమె పడుతున్న మానసిక క్షోభను చూసి మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా చలించిపోయారు. ఆడబిడ్డలను వేధించినా, వారి ఆస్తులను అక్రమంగా లాక్కున్నా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వెంటనే స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎమ్మార్వో లతో ఫోన్‌లో మాట్లాడి, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తిని వెంటనే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సదరు మహిళకు పూర్తి న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బాధిత మహిళ కుటుంబంపై దాడులు జరిగే ప్రమాదం ఉందని గ్రహించిన మంత్రి దుర్గేష్.. ఆ కుటుంబానికి తక్షణమే పూర్తి పోలీసు ప్రొటెక్షన్ (రక్షణ) కల్పించాలని అధికారులను ఆదేశించారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కారని, పేదల భూములను కాపాడటమే ఈ ప్రభుత్వ బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. తమ ఫిర్యాదుపై మంత్రి దుర్గేష్ చూపిన చొరవ, తక్షణ స్పందన చూసి బాధితురాలు శీలావతి, ఆమెతో పాటు వచ్చిన బంధువులు భావోద్వేగానికి లోనయ్యారు. తమకు కానరాని న్యాయం మంత్రి కందుల దుర్గేష్ రూపంలో దొరికిందని హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి దుర్గేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను తెలుగు దేశం పార్టీ యువ నాయకులు నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి స్వీట్స్ పంచి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్ర కుమార్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి సత్యనారా యణ, చింతపల్లి బుజియ్య, రంగయ్య, అయ్యప్ప పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ నాయకుల్లో అన్న ఎన్టీఆర్ అగ్రగామి

### మహానాడు వేదికగా కార్యకర్తలకు పాదాభివందనం తెలిపిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

దేశం గర్వించదగ్గ నాయకుల్లో అన్న నందమూరి తారకరామారావు అగ్రగణ్యులని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం, తెలుగు జాతి అభివృద్ధి కోసం, ప్రజల కోసం నిరంతరం ఆలోచించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. గురువారం అన్న ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్లో, వాడపాలెంలో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన, ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి క్లస్టర్ 6 కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్న డిజిటల్ మహానాడుకు తరలి వెళ్లి హాజరు నమోదు చేయించుకున్నారు. డిజిటల్ మహానాడును వీక్షించారు అనంతరం ఆయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ కార్యకర్తలు, పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే మహిళా కార్యకర్తలను గౌరవించమని వారిని సత్కరించుకునే కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. మహానాడుకి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులకు స్వయంగా ఆయనే భోజనం వడ్డించారు. సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు. కార్యకర్త అధినేత అనేది తెలుగుదేశం పార్టీ విధానమన్నారు. 44 సంవత్సరాలుగా పార్టీ గెలుపు, ఓటములు, ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకొని నిలబడిందంటే అందుకు అంకితభావం కలిగిన కార్యకర్తలే కారణమన్నారు. తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలే అని గుర్తు చేశారు. అనేక సంక్షోభాలు చూసిన తెలుగుదేశం పార్టీ సంక్షోభాలను సైతం అవకాశాలుగా మార్చుకుని ముందుకు వెళ్లడం, అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల కోసం పనిచేయటం వల్లనే తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తూ ఉంటారన్నారు. కార్యకర్తలందరికీ పాదాభివందనం చేస్తున్నానన్నారు. సుశిక్షితులైన కార్య కర్తలు ఉండటమే తెలుగుదేశం పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు. కార్యకర్తలే కొండంత అండగా నిలవడమే తెదేపా బలమన్నారు. కార్యకర్తలు అందరూ గర్విస్తూ నియోజకవర్గ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి చేదోడుగా నిలవాలని పిలుపు నిచ్చారు. సత్కారం పొందిన కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆలమూరు మండలం క్లస్టర్ 9,10 మరియు ఆత్రేయపురంమండలం క్లస్టర్ 1 లో జరిగిన మహానాడు కార్యక్రమంలో అయన పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 'హైబ్రిడ్ మహానాడు' కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**

మండలంలోని స్థానిక టేకులబోరులోని భాస్కర టాకీస్‌లో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము, మండల అధ్యక్షులు యాడవల్లి భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, కో-క్లస్టర్ ఇంచార్జ్ ఎస్కె రసూల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహానాడు రెండో రోజు వేడుకలను నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు యాడవల్లి భాస్కర్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించి, నివాళులర్పించారు.



**ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష వీక్షణం తీర్మానం :** కూనవరం మండలంలోని నలు మూలల నుండి తరలివచ్చిన టిడిపి సీనియర్ నాయకులు, యువత, అభిమానులు మరియు మహిళలు ఈ 'హైబ్రిడ్ మహానాడు' కార్యక్రమాలను ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ఆసక్తిగా వీక్షించారు. కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ ద్వారా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు. సమావేశంలో భాగంగా మండలంలోని పలు ప్రజా సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారం కొరకు తీర్మానాలు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త సంక్షేమాన్ని చూసుకోవడం పార్టీ బాధ్యతని నాయకులు స్పష్టం చేశారు. 16 పంచాయితీలు నుండి ముగ్గురు చొప్పున సీనియర్ నాయకులను తెలుగుదేశం పార్టీకి పుట్టిన కాంచి సేవలు అందించిన ఉత్తమ తెలుగు సైనికులు ఆయన సీనియర్లను శాలువా కప్పి సన్మానించడం జరిగింది. పాల్గొన్న ముఖ్య నాయకులు మరియు ప్రజాప్రతినిధులు. ఈ మహానాడు కార్యక్రమంలో మండల స్థాయి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కమిటీ యాడవల్లి భాస్కరరావు (మండల ప్రెసిడెంట్), పొడియం అప్పారావు (ప్రధాన కార్యదర్శి), చలికాని ఉమా మహేశ్వర రావు (ఉపాధ్యక్షులు), మడకం చిన్ని, చింతం రమేష్ (ఆర్గనైజింగ్ సెక్రెటరీలు), నాచుపల్లి వెంకటేశ్వర్లు, పైదా రాజయ్య, బట్టు భాస్కరరావు (కార్యదర్శులు), సోమక సత్యనారాయణ (ట్రెజరర్). ఇంచార్జ్ బాధ్యులు మోసం రాము (క్లస్టర్ ఇంచార్జ్), ఎస్కె రసూల్ (కో-క్లస్టర్ ఇంచార్జ్), చెలికాని వెంకటలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, వీరమల్లు సునీల్, కుంజా వెంకట్ (యూనిట్ ఇంచార్జ్‌లు) సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు ఇంటి భాస్కరరావు (నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు), తోటకూర వెంకన్న (సొసైటీ చైర్మన్), గడేసుల ప్రేమ్చంద్, భారతపాటి ప్రకాష్ (మాజీ మండల అధ్యక్షులు), సోడే మధుసూదన్ రావు (స్టేట్ ఎస్ సి సెల్ సెక్రెటరీ), ఎడవల్లి కన్యకా పరమేశ్వరి (మాజీ జెడ్పిటిసి), శ్రీమంతుల సతీష్, కర్రీ సుదర్శన్ రావు, కొక్కిరేణి ఆదినారాయణ (సీనియర్ నాయకులు). అనుబంధ సంఘాల నాయకులు లంబు వాసు, తుంగల కన్నారావు (తెలుగు రైతు విభాగం), ముప్పెనబోయిన నాగరాజు (బీసీ సెల్), కరక సర్వేశ్వరరావు (ఎస్టీ సెల్), బర్ల నాగరాజు (ఎస్సీ సెల్), వెళ్ళంకి వెంకన్న (తెలుగు యువత), సోడే ధనలక్ష్మి (మండల మహిళా అధ్యక్షురాలు), సఫి (మైనారిటీ సెల్). గ్రామశాఖ, బూత్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్‌లు సుదీపాక సాయి రమణ, బొల్లి లక్ష్మి, శీలం నాగేశ్వరావు (మాజీ సర్పంచ్‌లు), సాయిలి బుచ్చిరాజు (మాజీ ఉపసర్పంచ్), హెచ్ రాము, హెచ్ రవి, ఎడ్ల రాంబాబు, బోడ వెంకటేశ్వర్లు, జిగిని దన్నురి శ్రీనివాసరావు, మడెం రవి చంద్ర ప్రసాద్, జోడే నాగేశ్వరావు, సోడే రవి కిషోర్, ఎడ్ల వేంకటేష్, కరక సాంబ, ఆవుల గోపాల కృష్ణ, కారెం రాణి, కట్టం సునీత మరియు ఇతర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్.టీ.ఆర్. జయంతి వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేతగా ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలో తన అసామాన్య నటనతో కోట్లాది అభిమానులను సంపాదించుకున్న ఎన్టీఆర్ రాజకీయ రంగంలోకి ప్రవేశించిన అతి తక్కువ కాలంలోనే ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ ప్రజానాయకుడిగా చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. యువత సమాజ సేవ పట్ల అంకిత భావంతో ముందుకు సాగాలని, మహానేతల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు , సీఐలు పుల్లారావు , తమ్మినాయుడు, ఆర్ఐ బ్రహ్మానందం మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్‌కి నివాళులర్పించారు.